VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER  QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 317, పేజీలు - 08
శనివారం, మార్చి 2, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


MAHESH KUMAR KOVURY  CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

# నీళ్లే ఎజెండాగా ఎన్నికల సమరం

## - కాంగ్రెస్‌పై ఎదురుదాడే - 10వ తేదీ నుంచి రంగంలోకి కేసీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో తెలంగాణలో రెండు జాతీయ పార్టీల కన్నా ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది భారత రాష్ట్ర సమితి. 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లడం వల్ల ఎలాంటి ప్లస్ పాయింట్లు ఉంటాయని కేసీఆర్ అంచనా వేసుకున్నారో ఇప్పుడు.. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం అంతగా మైనస్ అవుతోంది. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి మరో వైపు పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు, బలమైన అభ్యర్థుల్ని ఎంపిక చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం మరితం టెన్షన్‌కు గురి చేస్తున్నాయి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. కానీ తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే వెళ్లాలని డిసైడయ్యారు. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని డిసైడయ్యారు.

### తెలంగాణ ఉద్యమ ఫార్ములాని మళ్లీ ప్రయోగిస్తున్న బీఆర్ఎస్

తెలంగాణ ఉద్యమం నాటి నినాదమే నేటి ఓట్లనాదమైంది. ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు- నినాదం మార్మోగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం 6లో




## బెంగళూరులోని రామేశ్వరం
# కేఫ్‌లో భారీ పేలుడు

- తొమ్మిది మందికి గాయాలు
- కేఫ్ పేలుడులో ఉగ్రవాదుల హస్తం
- బ్యాగులోని టిఫిన్ బాక్స్‌లో ఐఈడీ బ్లాస్ట్



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** నిత్యం రద్దీగా ఉండే కర్ణాటక రాజధాని బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన పేలుడు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ పేలుడు ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. అయితే ఈ పేలుడు సంభవించిన తర్వాత అంతా అది గ్యాస్ సిలిండర్ కారణం అనుకున్నా ఓ గుర్తు తెలియని వ్యక్తి కేఫ్‌లో వదిలి వెళ్లిన బ్యాగులోని టిఫిన్ బాక్స్‌లో ఉంచిన ఐఈడీ పేలినట్లు కర్ణాటక ప్రభుత్వం తాజాగా నిర్ధారించింది. ఈ మేరకు స్వయంగా 6లో

# మోసం చేసే వాడే మోదీ

## మోదీ, జగన్ కలిసే మోసం చేశారన్న షర్మిల

- తిరుపతిలో కాంగ్రెస్ ప్రత్యేక హోదా డిక్లరేషన్ సభ - హాజరైన షర్మిల, సచిన్ పైలెట్, సీపీఐ నారాయణ, సీపీఎం శ్రీనివాసరావు - ప్రత్యేక హోదాపై మోదీని నిలదీసిన షర్మిల





**తిరుపతి (ప్రశ్న న్యూస్)** కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేకహోదాపై తొలి సంతకం చేస్తామని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి ప్రకటించారు. గతంలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారంలో ప్రత్యేకహోదా ఇస్తామని హామీ ఇచ్చిన తిరుపతి తారక రామ గ్రౌండ్ లో ఏపీసీసీ ప్రత్యేక హోదా సాధన సభ నిర్వహించింది. ప్రత్యేక హోదా పై డిక్లరేషన్ ప్రకటన చేశారు షర్మిలారెడ్డి. అధికారంలో వచ్చిన వెంటనే హోదాపై రాహుల్ తొలి సంతకం చేస్తామన్నారు. 10 ఏళ్లు ప్రత్యేక హోదా అమలు చేస్తామని "ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు అని స్పష్టం చేశారు. హోదా పై మూడు నామాల వానికే మోడీ పంగనామాలు పెట్టాడని విమర్శించారు.

### మోడీ ఒక కేడీ

పంగనామాలు పెట్టిన మోడీ ఒక కేడీ అని షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. మోడీ అంటే మోసం. మోసం చేసే వాడే మోడీ అని మండిపడ్డారు. హోదా అడిగితే తల్లిని చంపి బిడ్డను వేరు చేశాడు అంటున్నాడని నిజానికి తల్లి లాంటి ఆంధ్రను చంపింది మోడి నేనని మండిపడ్డారు. హోదా ఇవ్వకుండా రాష్ట్రాన్ని మోడీ చంపాడన్నారు. పోలవరం కట్టకుండా రాష్ట్రాన్ని చంపుతుంది మోడీ నేనని విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని చంపింది మోడీ నేనని విమర్శఇంచారు. ప్రత్యేక హోదా ఇచ్చే వాళ్ళు కావాలా.? హోదా ను తాకట్టు పెట్టే వాళ్ళు కావాలా.? అని వైఎస్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. కోమాలో ఉన్న కాంగ్రెస్ లో నేను చేరింది కేవలం విభజన హామీల సాధన కోసమేనని హోదాకోసం అరాట పడే వాళ్ళ మధ్య హోదాను తాకట్టు పెట్టే వారికి మధ్య జరుగుతున్న 6లో

## పేద విద్యార్థులకు
# పెద్ద చదువులే లక్ష్యం

- జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల చేసిన సీఎం జగన్




**కృష్ణా (ప్రశ్న న్యూస్)** చదువు అనే సంపదతో ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదగాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. అక్టోబర్ - డిసెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల సందర్భంగా కృష్ణా జిల్లా పామర్రు సభలో శుక్రవారం ఆయన ప్రసంగించారు. విద్యా దీవెనతో 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి కలుగుతుందని అన్నారు 6లో

# రాజీనామా చేద్దాం
## సిరిసిల్లలోనే తేల్చుకుందాం

- కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సవాళ్లు, ప్రతి సవాళ్లతో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. గురువారం సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసరగా, దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఎమ్మెల్యేలుగా ఇద్దరం రాజీనామా 6లో

## త్వరలో రైతు, విద్యా
# కమిషన్లు ఏర్పాటు

- సీఎం రేవంత్ కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలో రైతు, విద్యా కమిషన్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పౌరసంఘాల ప్రతినిధులతో శుక్రవారం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. కౌలు రైతుల రక్షణ కోసం చట్టాన్ని తీసుకొచ్చే యోచనలో ఉన్నామని స్పష్టం చేశారు. పంట మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రైతు, విద్యా కమిషన్లు త్వరలోనే ఏర్పాటు చేస్తామని, విద్యా విధానం ఎలా ఉండాలనేది కమిషన్ నిర్ణయిస్తుందని తెలిపారు. 25 ఎకరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేయనున్నట్లు రేవంత్ తెలిపారు.

### కౌలు రైతుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం

పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో 6లో

# మాపై కోపాన్ని.. రైతులపై చూపొద్దు


- 'మేడిగడ్డ'పై రేవంత్ సర్కారుకు కేటీఆర్ కీలక సూచన
- నాగార్జునసాగర్, శ్రీశైలంలోనూ లీకులొచ్చాయి
- మేము రాజకీయం చేయలేదే అంటూ కేటీఆర్ కామెంట్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి చూస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం నిష్ఫలమైందని దుష్ప్రచారం చేస్తున్నారని, కాళేశ్వరం 6లో

# ప్రజా గళం పేరుతో ప్రజల్లోకి

- మార్చి 6 నుంచి సభలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆరు పదుల వయసులోనూ విశ్రాంతి ఎరుగక పార్టీ కేడర్ ను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంటు 6లో

# తెలంగాణలో అమల్లోకి గృహలక్ష్మి పథకం


## - 'జీరో' బిల్లు జారీ షురూ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకం (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ పథకం కింద వినియోగదారులకు జీరో బిల్లుల జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. మీటర్ రీడర్లు ఇంటింటికీ వెళ్లి రీడింగ్‌ను తీసి 200 యూనిట్లలోపు బిల్లు వచ్చిన వినియోగదారులకు జీరో బిల్లులు అందజేస్తున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని తెల్లరేషన్ కార్డుతో, ఆధార్ కార్డు అనుసంధానం చేసుకున్న వారికి జీరో బిల్లులను అందిస్తున్నట్లు డిస్కంలు తెలిపాయి. మార్చి 1 నుంచి జీరో బిల్లులు అందజేస్తున్నట్లు మీటర్ రీడర్లు తెలిపారు. జీరో బిల్లులు రాని వారు 6లో

# ప్రభుత్వ పదవుల్లోకి ప్రైవేటు వ్యక్తులు

## - మోదీ సర్కార్ కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో పరిపాలనా సౌలభ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు, కేంద్ర ప్రభుత్వంలో ప్రైవేటు వ్యక్తుల ప్రతిభను ఉపయోగించుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 25 మంది ప్రైవేటు రంగ నిపుణులు త్వరలోనే కేంద్రం ప్రభుత్వంలోని కీలక పదవుల్లో చేరనున్నట్లు అధికార వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో వీరు 6లో

# అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఏసీపి ఇర్షాద్

- సంవత్సరం గడిచిన ఒకటే నోటీసు ఇచ్చారని ఆరోపణ
- రహదారులపైనే అక్రమ నిర్మాణాలు కాలనీలో పరిస్థితి ఏమిటో.?
- ఏసిపి, సెక్షన్ ఆఫీసర్ కనుసైకిల్లోని జోరుగా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలపై కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహించడం పరిపాటిగా మారింది. మలక్ పేట సర్కిల్ 6 లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణ జోరు కొనసాగుతోంది. సంవత్సరానికి ఒకటే నోటీసు ఇస్తూ అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహించడం విడ్డూరంగా మారిందని ముసరంబాగ్ చౌరస్తా లోని పక్కింటి నెంబర్ 16-11-771/1, రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంది. ప్రభుత్వాదానికి భారీగా గండికోడుతూ టౌన్ ప్లానింగ్ ఏసిపి ఇర్షద్, సెక్షన్ ఆఫీసర్ సునీత ఆధ్వర్యంలో ఈ భారీ అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోవడంలేదని అధికారులకు అక్రమ నిర్మాణదారులతో అంతర్గత ఒప్పందాలు ఉన్నాయి కాబట్టే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఒక ఏసీపీ స్థాయి అధికారి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం విడ్డూరంగా మారింది. అధికారి అవినీతితోనే భారీ స్థాయిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నోటీసులు ఇవ్వరు.. చర్యలు తీసుకోరు..

మలక్ పేట్ సర్కిల్ 6 లోని అక్రమ నిర్మాణాలకు అధికారులు తోడు ఉండడం పట్ల జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అంటే ఎంత స్థాయిలో అవినీతి పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్
## బ్లాస్టింగ్‌లతో గ్రామస్థుల అవస్థలు





**కీసర(ప్రశ్నన్యూస్ )**కీసర మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 918,215 లోని 887 10 ఎకరాల ప్రభుత్వ భూములో బ్లాస్టింగ్ చేస్తుండడంతో అంకరెడ్డిపల్లి స్థానికులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని బ్లాస్టింగ్ చేస్తున్న



వాహనాలను సీజ్ చేసినారు.స్థానికులు మాట్లాడుతూ 35 ఫీట్ల వరకు అనుమతులు తీసుకొని సుమారు 100 ఫీట్లతో బ్లాస్టింగ్ చేస్తుండడంతో గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.బ్లాస్టింగ్ చేయడం వల్ల గ్రామంలోని ఇండ్ల రేకులు పగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెక్కఆడితే డొక్కాడని మేము అతి కష్టం మీద ఇల్లు కట్టుకొని నివసిస్తుంటే 100 ఫీట్లతో బ్లాస్టింగ్ చేయడంతో రేకులు మళ్లీ పగిలిపోతున్నాయని ఏం చేయాలో అర్థం అవ్వట్లేదు అని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పుడైనా దయ తలచి రెవెన్యూ అధికారులు ఈ బ్లాస్టింగ్ ఆపుతారని కోరుతున్నారు.ఎమ్మార్వో మాట్లాడుతూ గ్రామస్తులు ఫిర్యాదు మేరకు ఈ బ్లాస్టింగ్ వాహనాలు సీజ్ చేస్తునమాని అన్నారు.అనుమతి పత్రాలను పరిశీలించి పై అధికారుల ఆదేశాలతో కేసు నమోదు చేస్తామని అన్నారు.

# స్టిల్ట్‌లో నిర్మాణాలు మామూళ్లతో అధికారులు

- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని జోనల్ కమిషనర్
- అక్రమాలను పెంచి పోషిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది
- కాప్రా సర్కిల్ అధికారులకు మామూళ్లు ఇస్తే చర్యలే ఉండవా.?
- నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేయని ఏసిపి గిరిరాజ్


ప్రజాప్రశ్న
స్టిల్ట్‌లో నిర్మాణాలు
చర్యలు తీసుకోని అధికారులు

**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. అక్రమ నిర్మాణాలపై పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటే లంచాలు భారీ స్థాయిలో వసూల్ చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమల నగర్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. స్టిల్ట్ లో దుకాణాలు ఏర్పాటు చేసిన అధికారులు ఇప్పటివరకు కూల్చివేతలు చేయకపోవడం వెనక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడు నోటీసులు జారీ చేశాము కూల్చివేతలు చేస్తామంటూ చెప్పడం తప్ప ఇప్పటివరకు కూల్చివేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమలానగర్ వార్డు కార్యాలయం వద్ద పక్కింటి నెంబర్ 1-7-43/125 మహేష్ నగర్ లో స్టిల్ట్ లో పార్కింగ్ ఏర్పాటు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాటు అక్రమ అంతస్తులు వేయడం జరిగిందని ఇదేవిధంగా కమల నగర్ లోని ఎదురింటి నెంబర్ 1-7-165 ముందు స్టిల్ట్ లో దుకాణాలు ఏర్పాటు చేశారని అక్రమంగా అంతస్తులు వేశారని పలుమార్లు పత్రికలో కథనాలు వచ్చిన ఇప్పటివరకు కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ గిరిరాజ్ కూల్చి వేయకుండా అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఇంచార్జ్ జోనల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి చర్యలు తీసుకుని కూల్చివేతలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.





### అక్రమ నిర్మాణాలపై ఏసిపి గిరిరాజ్ నిర్లక్ష్యం..



కాప్రా సర్కిల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించవలసిన ఏసిపి గిరిరాజ్ మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాప్రా సర్కిల్ పరిధిలో చైన్ మెన్ లు, న్యాక్ ఇంజనీర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుందని అక్రమ నిర్మాణాల వద్ద వీళ్ళ హవా నే నడుస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాల సమాచారం అధికారులకు ఇవ్వకుండా వీళ్లే వసూల్ చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకురాకపోవడంతో పత్రికలో కథనాలు వచ్చే వరకు అధికారులకు ఏమీ తెలవకపోవడం విడ్డూరంగా మారింది. పలు పత్రికలో కథనాలు వచ్చిన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు కూల్చివేతలు కు ఆదేశాలు జారీ చేయకపోవడం వెనుక జోనల్ కమీషనర్ బాధ్యత రాహిత్యమని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైన ఇంచార్జ్ జోనల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి స్పందించి కూల్చివేత్తలు చేస్తారో లేక అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తారో వేచి చూడాలి.

# సారాకు నిండు ప్రాణం బలి

**శ్రీకాకుళం** సారాకు ఓ నిండుప్రాణం బలైంది. మరో ఇద్దరు అపస్మారకస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.శ్రీకాకుళం జిల్లా మెరకముడిదాం మండలం రాచపేట గ్రామానికి చెందిన రౌతు సత్యం , సూర్యనారాయణ, అప్పారావుతో పాటు మరో ఎనిమిది మంది చెత్త సేకరించి అమ్మకాలు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. వీరంతా ఉదయం ఆటో లో పాలకొండకు చెందిన చంటి వివాహానికి హాజరయ్యారు. మధ్యాహ్నం విందు సందర్భంగా చంటి వీరందరికీ సారా సరఫరా చేశాడు. ఒంటిగంట సమయంలో సారా తాగిన వీరంతా భోజనం చేసి ఆటోలో తమ స్వగ్రా మానికి బయలుదేరారు. రేగిడి మండలం రెడ్డిపేట జంక్షన్ దగ్గరకు వచ్చేసరికి ఆటోలో ఉన్న సత్యం, సూర్యనారాయణ, అప్పారావు అస్వస్థతకు గురయ్యారు. దీంతో డ్రైవర్ ఆటోను నిలిపివేసి 108కు ఫోన్ చేశారు. 108 సిబ్బంది వచ్చి చూడగా సత్యం అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అపస్మారకస్థితిలో ఉన్న అప్పారావు, సూర్యనారాయణను రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. మృతుడు సత్యంకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి గేటు టర్నింగ్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు ఢీకొని వెనుక చక్రం కింద నలిగి ఘటనా స్థలంలో అక్కడికక్కడే ఒక వ్యక్తి మృతి చెందాడు. చనిపోయిన వ్యక్తి వెంగళరావు కాలనీకి చెందిన రమణ అని స్థానికులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# క్షతగాత్రులను పరామర్శించిన టీడీపీ నేత పెమ్మసాని

**గుంటూరు** పెళ్ళివేడుకలో పాల్గొని తిరిగివస్తూ గుంటూరు రూరల్ మండలం తక్కెళ్ళపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స కొనసాగుతోంది.మంగళగిరికి చెందిన గార్లపాటి నాగలక్ష్మి, డ్రైవర్ శ్రీకాంత్లను టీడీపీ నేత పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం లో మరణించిన వారికి 50 వేలు, గాయపడిన వారికి 25 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తానని అన్నారు.

# శ్రీ పారపూడి కనక చింతయ్య వీరమ్మ తల్లి సిడి బండి మహోత్సవం

**విజయవాడ** ఉయ్యూరులో శ్రీ పారపూడి కనక చింతయ్య వీరమ్మ తల్లి తిరునాళ్ల 15 రోజులు పాటు జరిగే మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆనవాయితీగా పరంపరగా కొనసాగుతున్న 11వ రోజు సిడి బండి మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భాజా భజంత్రీలతో డప్పు చప్పులతో కొమ్ముల బూరలతో భారీ పోలీసు బందోబస్తు నడుమ కోలాహలముగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించి భక్తులు తమ మొక్కలు తీర్చుకొనుటకు పరిసర ప్రాంత భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఉయ్యూరు నగరవిధులు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది.

# బేతంచెర్లకు 3న కృష్ణా జలాలు

## - చైర్మన్ చలం రెడ్డి

**బేతంచేర్ల** ఈ నెరల 3న గోరుకల్లు రిజర్వాయర్ నుండి శుద్ధజల నీరు బేతంచెర్ల పట్టణానికి రాబోతోందని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం దుర్గాపేటలోని సిద్ధప్ప గుడి వద్ద గల వాటర్ ట్యాంకులు మరియు నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలనుపరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహిం చారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గోరు కల్లు రిజర్వాయర్ నుండి 351 కోట్ల నిర్మించిన వాటర్ గ్రిడ్ పనులు ఆర్థిక మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,సహాయ సహకారాలతో పూర్తి చేయడం జరిగిందని,సోమవారం పట్టణానికి నీళ్లు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, సంబంధింత అధికారులు పట్టణం లో ఉన్న వాటర్ ట్యానీకులు సిద్ధ చేయాలని,ఏమైనా మరమ్మతులు ఉంటే వాటి పనులు సైతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్ రెడ్డి , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రాజు,రాజునాయక్ , కాంట్రాక్టర్ పుల్లయ్య,వైసీపీ నాయకులు నడ్డి శ్రీనివాసులు,బొద్దుల రమేష్,ఉయ్యాలవాడ భాస్కర్,మురళి,వైసీపీ ఎస్సీ సెల్ డోన్ నియోజకవర్గం మానిటరింగ్ సభ్యులు తిక్క వెంకటేశ్వర్లు,సుందర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# దూసుకెళ్తున్న జీడీపీ

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి ఊహించిన దానికంటే అత్యధికంగా దూసుకెళ్తోంది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే రెండు రెట్లు పెరగడం విశేషం. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 8.4 శాతానికి చేరుకుందని గురువారం జాతీయ గణాంకాల కార్యాలయం(ఎన్ఎస్ఓ) వెల్లడించింది. ఇది గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 4.3 శాతం కంటే చాలా ఎక్కువ. అంతేకాకుండా భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) అంచనా వేసిన 6.5 శాతం కంటే అధికం. ఇదే సమయంలో మొదటి, రెండో త్రైమాసికలకు సంబంధించిన గణాంకాలను కూడా ఎన్ఎస్ఓ సవరించింది. ఇంతకుముందు మొదటి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండగా 8.2 శాతానికి సవరించింది. అలాగే రెండో త్రైమాసికానికి వృద్ధి రేటును 7.6 శాతం నుంచి 8.1 శాతానికి పెంచింది2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి కూడా ఎన్ఎస్ఓ వృద్ధి అంచనాను 7 శాతం నుండి 7.6 శాతానికి సవరించింది. తయారీ రంగం నెమ్మదించడం, బలహీనమైన వినియోగం కారణంగా అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో వృద్ధి మందగిస్తుందని పలువురు ఆర్థికవేత్తలు రాయిటర్స్ పోల్‌లో భావించారు. అయితే, అందుకు భిన్నంగా వృద్ధి రేటు పుంజుకోవడం గమనార్హం. సమీక్షించిన కాలంలో తయారీ రంగం 11.6 శాతం, నిర్మాణ రంగం 10.7 శాతం, వ్యవసాయ రంగం 3.8 శాతం వృద్ధి చెందాయి. మైనింగ్ రంగ వృద్ధి 7.5 శాతం, విద్యుత్, ఇతర యుటిలిటీల వృద్ధి 9 శాతంతో జీడీపీ పెరుగుదలకు దోహదపడ్డాయి. ప్రధాన రంగాల్లో వృద్ధి పెరగడమే జీడీపీ పుంజుకునేందుకు ప్రధాన కారణమని ప్రభుత్వం తెలిపింది.మరోవైపు, భారత ఎనిమిది కీలక రంగాల వృద్ధి రేటు వార్షిక ప్రాతిపదికన జనవరి నెలకు సంబంధించి 15 నెలల కనిష్టంతో 3.6 శాతంగా నమోదైందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. అంతకుముందు డిసెంబర్‌లో ఇది 4.9 శాతం పెరిగింది. ప్రధానంగా బొగ్గు, ఉక్కు, సిమెంట్, సహజ వాయువు, విద్యుత్, ముడి చమురు రంగాల్లో ఉత్పత్తి సానుకూలంగా నమోదైంది.వృద్ధి రేటు వేగంగా పెరగడానికి కారణం స్పష్టంగా బేస్ ప్రభావం. అటువంటి పరిస్థితిలో, దీనిలో స్పష్టత కోసం మనం త్రైమాసిక ప్రాతిపదికన ఉఆఖ ని చూడవలసి ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇది త్రైమాసిక ప్రాతిపదికన మెరుగుపడటం మంచి విషయం అని వారు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం ఉఎం రూ. 30.1 లక్షల కోట్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది 18.8% పెరుగుదల. కానీ రెండు ఆర్థిక సంవత్సరాల కంటే 22.4% తక్కువ. ఉఎం ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం ఉత్పత్తి .. ఆదాయాన్ని చూపుతుంది. ఇన్‌పుట్ ఖర్చు?ముడి పదార్థాల ధరను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఇచ్చిన వ్యవధిలో ఎన్ని రూపాయల విలువైన వస్తువులు.. సేవలు ఉత్పత్తి జరిగిందో ఇది తెలియజేస్తుంది.వృద్ధి గణాంకాలు అద్భుతంగా కనిపిస్తున్నప్పటికీ అవి కొంతమంది ఆర్థిక నిపుణులను నిరాశపరిచాయి. కొటక్ మహీంద్రా బ్యాంక్ సీనియర్ ఎకనామిస్ట్ ఉపాసన భరద్వాజ్ తన అంచనా 21.7%కంటే తక్కువగా ఉందని చెప్పారు. అయితే, ఆబా బ్యాంక్, సింగపూర్ ఆధారిత ఆర్థికవేత్త రాధికారావు వంటి నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారు. తన అంచనా ప్రకారం వృద్ధి రేటు ఉందని ఆయన అన్నారు. కోటక్ బ్యాంక్ భరద్వాజ్ జూలై నుండి ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడటం ప్రారంభించాయని, ఇప్పుడు అది వేగం పుంజుకుందని చెప్పారు. టీకాలు వేసుకుంటే ఆర్థిక కార్యకలాపాలు మరింత వేగవంతం కాగలవని ఆయన అభిప్రాయపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రాష్ట్రాలు లోటు తీర్చేందుకు రూ 1.5 లక్షల కోట్లు ఋణం ఉంటుంది అని చెప్పింది.అంటే ఆదాయ సేకరణ వ్యయం కంటే తక్కువగా ఉండవచ్చు, కాబట్టి ఒక నెలలో లక్ష రూపాయల కంటే ఎక్కువ సేకరణ జరిగిందని చెబితే, అది మంచి విషయం. అప్పుడు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. అటువంటి పరిస్థితిలో, అత్యుత్తమ డేటా ఆర్థిక రంగం నుండి వస్తుంది. ఇది మరింత విశ్వసనీయమైనది. కంపెనీలు ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నాయో లేదో బ్యాంక్ రుణాలు సూచిస్తాయి. అయితే, వర్కింగ్ క్యాపిటల్ కోసం తీసుకున్న బ్యాంక్ రుణాలు వార్షిక వృద్ధిని చూపలేవు. డెట్ మార్కెట్ సంభావ్య పెట్టుబడుల గురించి చెబుతుంది. కానీ, ప్రస్తుతానికి ఈ ఫ్రంట్‌లో కూడా ఏమీ మంచిది కాదు.జీడీపీ అంచనాల్ని మించి నమోదవగా.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ సామర్థ్యానికి జీడీపీ గణాంకాలు నిదర్శనం అని ట్విట్టర్ (చీ) వేదికగా పోస్ట్ చేశారు. 'తాజాగా జీడీపీ గణాంకాలు భారత ఆర్థిక వ్యవస్థ బలం, సామర్థ్యా?న్ని ప్రతిబింబిస్తున్నాయి. వేగవంతమైన వృద్ధికి, 140 కోట్ల మంది భారతీయులు అత్యుత్తమ జీవనం గడిపేందుకు, వికసిత భారత్‌ను సృష్టించేందుకు ప్రభుత్వం తన చర్యల్ని కొనసాగిస్తుంది.' అని అన్నారు మోదీ.

# ప్రాణాలు కాపాడే స్వచ్ఛంద రక్తదాతలం అవుదాం

ధనికులు, పేదలు అనే వ్యత్యాసం లేకుండా ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా (16 నుండి 60 సంవత్సరాల వయస్సుగల) రక్తం, ప్లాస్మా లేదా ప్లేట్లెట్స్ దానం చేసి మరొక ప్రాణాన్ని కాపాడి మానవత్వాన్ని ప్రదర్శించవచ్చు. మన దేశంలో అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత లాంటి కారణాల వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది. మన బంధుమిత్రులు ప్రాణాపాయంలో ఉన్నపుడు వెంటనే సురక్షిత రక్తాన్ని దానం చేసేందుకు ముందుకు రావాలనే అవగాహనను ప్రజలకు కల్పించే సదుద్దేశంతో ప్రతి ఏటా రక్త మార్పిడి పితామహుడు డా: జైగోపాల్ జోలి జన్మదినం సందర్భంగా 01 అక్టోబర్ రోజున "జాతీయ స్వచ్ఛంధ రక్త దాతల దినం" జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. మన జీవితకాలంలో మరొకరికి ప్రాణ దానం చేయడమే భావన అనంత సంతృప్తిని ఇస్తుంది.

**రక్తదానం:** ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో ఒక శాతం మంది రక్తదానం ద్వారా రక్త అవసరాన్ని పూర్తి చేయవచ్చు. భారతదేశంలో 1.9 మిలియన్ యూనిట్ల రక్త కొరత ఉందని, రక్తం సకాలంలో అందక అనేక ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని తేలింది. రక్తం ఆపదలో ఉన్న సమయంలోనే దానం చేయాలనే తప్పుడు భావన దేశ విద్యావంతుల్లో కూడా ఉండడం దురదృష్టకరం. రక్తనిధి కేంద్రాల ద్వారా నిరంతరం స్వచ్ఛంధ రక్తదాతల నుండి సురక్షిత రక్తాన్ని సేకరించి, ఆపదలో ఉన్న రోగులకు అందించే పవిత్ర కార్యం అవిశ్రాంతంగా జరుగుతూనే ఉంది. స్వచ్ఛంధ రక్తదానం ఒక ఉత్తమ శ్రేణి నిస్వార్థ సేవగా గుర్తించబడింది. 16 నుండి 60 వయస్సుగల సురక్షిత రక్తదాత నుండి 350 మిలీ రక్తాన్ని సేకరిస్తారు. ఒకే వ్యక్తి రెండు రక్తదానాల మధ్య కనీసం 3 మాసాల వ్యవధి ఉండాలి. రక్తంలో ఏ, బి, ఏబి మరియు ఓ గ్రూపులు పాజిటివ్ మరియు నెగెటివ్ వర్గాలుగా ఉంటాయి. వీటిలో ఏబి పాజిటివ్‌ను సార్వత్రిక గ్రహీతగా మరియు ఓ పాజిటివ్‌ను సార్వత్రిక దాతగా పిలుస్తారు. 2016 గణాంకాల ప్రకారం ఇండియాలో 12 మిలియన్ యూనిట్ల అవసరానికి బదులు 10.9 మిలియన్ యూనిట్లు మాత్రమే అందుబాటులో ఉంది. 50 కిజీల కనీస బరువు, 12.5 గ్రామ్స్/డియల్ హిమోగ్లోబిన్ స్థాయి, రాబిస్/కాన్సర్/బిపి/షుగర్/హెచ్ఐవి/హెపటైటిస్/టిబి/సుఖవ్యధులు వంటి రుగ్మతలు లేని ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చు. ప్రభుత్వ రక్తనిధి కేంద్రాలు, రోటరీ/రెడ్ క్రాస్/లయన్స్/సంకల్ప్ ఫౌండేషన్/ ప్రభుత్వ అనుమతి పొందిన ఇతర రక్తనిధి కేంద్రాలలో రక్తదాతలు ఎప్పుడైనా రక్తదానం చేయవచ్చు. దాదాపు 60కి పైగా దేశాల్లో లేని రక్తకొరత ఇండియా లాంటి దేశాలలో అధికంగా ఉంది.

**ప్లాస్మా దానం:** ప్లాస్మా దానాన్ని "జీవిత కానుక (ది గిఫ్ట్ ఆఫ్ లైఫ్)"గా అభివర్ణిస్తారు. సంక్లిష్ట స్థితిలో ఉన్న రోగుల ప్రాణాలను ప్లాస్మాదానంతో కాపాడవచ్చు. మానవ శరీరంలో వ్యాధినిరోధకత లోపాలతో 150కి పైగా రుగ్మతలు కలుగుతాయి. ఇమేయునోగ్లోబ్యులిన్స్ లోపంతో రోగి పరిస్థితి విషమిస్తుంది. కోవిడ్-19 సోకిన వ్యక్తిలో కూడా రోగనిరోధకశక్తి బలహీనపడి, ఆరోగ్య పరిస్థితి విషమించి ప్రాణాపాయ దశకు చేరుతుంది. కోవిడ్-19 చికిత్సలో ప్లాస్మా ప్రధాన భూమిక నిర్వహిస్తుంది. రక్తంలోని లేత పసుపు రంగు ద్రవాన్ని ప్లాస్మా అంటారు. రక్తంలో దాదాపు 55 శాతం ప్లాస్మానే ఉంటుంది. ప్లాస్మాలో నీరు, ప్రోటీన్లు, ఎంజైమ్‌లు, ఆంటీబాడీలు మరియు లవణాలు ఉంటాయి. ప్లాస్మాతో శరీరంలో బ్లడ్ ప్రెషర్, సరైన రక్త పిహెచ్ (%జూం%) మరియు రక్త ఘనపరిమాణం నియంత్రించబడుతాయి. రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్రోటీన్లను ప్లాస్మా అందిస్తూ, రోగనిరోధకశక్తి వ్యవస్థను సరిచేస్తుంది. దీనికి తోడుగా దినచర్యలో కండరాల క్రియాశీలతను నియంత్రించడం, శ్వాస సంబంధ సమస్యల ఉపశమనానికి ప్లాస్మా తోడ్పడుతుంది. కోవిడ్-19 రోగులు, తీవ్ర ట్రామా, కాలిన గాయాలు, కాన్సర్ రోగులు, శ్వాస మరియు కాలేయ జబ్బులు, రక్తం గడ్డకట్టే సమస్యలకు దానం చేసిన ప్లాస్మాను వాడతారు. సాధారణ రక్తదానానికి మరియు ప్లాస్మా దానానికి పెద్ద వ్యత్యాసమేమీ ఉండదు. ప్లాస్మా దానానికి కొంత సమయం ఎక్కువ (ఒక గంట 15 నిమిషాల వరకు) పడుతుంది. రక్తదానం చేసిన తరువాత రక్తాన్ని ఎర్ర రక్త కణాలు (ఆర్‌బిసి), ప్లాస్మా మరియు ప్లేట్లెట్స్ భాగాలుగా విడదీస్తారు. రక్తదాత నుండి ఆటోమాటిక్ ప్లాస్మాఫెరసిస్ ప్రక్రియ ద్వారా ప్లాస్మాను వేరు చేసి, ఆర్బీసి మరియు ప్లేట్లెట్ భాగాలను సలైన్‌తో కలిపి తిరిగి దాతకు మాత్రమే అందిస్తారు. ఏ రకమైన రక్త గ్రూపు ఉన్న వారైనా ప్లాస్మాదానం చేయవచ్చు. కోవిడ్-19 నుండి కోలుకున్న వ్యక్తులు ప్లాస్మా దానం చేయడంతో కోవిడ్-19తో బాధ పడుతున్న రోగుల ప్రాణాలు కాపాడవచ్చు. కోవిడ్-19 నుండి కోలుకున్న వ్యక్తులు రెండు వారాలు లేదా కనీసం 14 రోజుల తరువాత ప్లాస్మా దానం చేయవచ్చు. ప్లాస్మాదానం తరువాత దాతల్లో ఎలాంటి పెద్ద ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కావు. దాత రక్తంలోంచి ప్లాస్మాను మాత్రమే సేకరిస్తూ, ఆర్బీసి మరియు ప్లేట్లెట్లను తిరిగి దాతలకే అందిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రాలు లేదా ప్రభుత్వ అనుమతి పొందిన కేంద్రాలు లేదా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించే రక్తనిధి కేంద్రాలలో వైద్యుల పర్యవేక్షణతో మాత్రమే ప్లాస్మా దానం చేయాలి. ప్రతి 28 రోజులకు ఒకసారి మరియు ఏడాదికి 13 సార్లు ప్లాస్మా దానం చేయవచ్చు. కరోనా కల్లోల వేళ మానవత్వాన్ని ప్రదర్శించి, ప్లాస్మా దానంతో మరో ప్రాణాన్ని కాపాడి, అందరికీ ఆదర్శంగా నిలుద్దాం.

**ప్లేట్లెట్స్ దానం:** రక్తంలోని ప్లేట్లెట్ కణాలు రక్తం గడ్డకట్టడాని, రక్తస్రావాన్ని అపడానికి ఉపయోగపడుతాయి. సాధారణంగా ల్యుకేమియా, కీమోథెరపీ, డెంగ్యూ లాంటి పలు అనారోగ్యలకు అత్యవసరంగా ప్లేట్లెట్స్ అవసరం అవుతాయి. ఎఫెరెసిస్ పద్ధతిలో దాత నుండి రక్తాన్ని తీసుకొని, దాని నుండి ప్లేట్లెట్లను మరియు ప్లాస్మాను వేరు చేసి, ఇతర ఆర్‌బిసి/డబ్ల్యూబిసి కలిగిన రక్తాన్ని తిరిగి దాతలకే ఎక్కిస్తారు. ప్లేట్లెట్స్ దానానికి 2 గంటల సమయం పడుతుంది. రక్తంలోకి ముఖ్యమైన ఆర్‌బిసి, డబ్ల్యూబిసిలు తిరిగి ఎక్కించటం వల్ల ప్లేట్లెట్స్ దాతలు ప్రతి రెండు వారాలకు ఒకసారి (ఏడాదిలో 24 సార్లు) ప్లేట్లెట్స్ దానం చేయవచ్చు. ప్లేట్లెట్ల కౌంట్ తగ్గడం వల్ల రోగులకు రక్తం గడ్డకట్టకుండా అధిక రక్తస్రావం జరిగి ప్రాణాపాయం కలుగుతుంది. ఇండియాలో స్వచ్ఛంద రక్తం, ప్లాస్మా మరియు ప్లేట్లెట్స్ దాతల కొరత అధికంగా ఉంది. అనేక మంది రోగులు సకాలంలో ఇవి అందక ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలోని యువత తమ జీవనశైలిలో భాగంగా రక్తదానాన్ని చేస్తూ, మరికొందరి ప్రాణాలను కాపాడే మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలి. ప్రాణదానం చేసే సత్కార్యంలో మనందరం స్వచ్ఛంద దాతలుగా ముందుకు సాగుదాం.

# కోరిన కోర్కెలు తీర్చే కామాక్షి దేవి





అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటిగా వెలుగొందుతున్న కామాక్షి దేవీ ఆలయం తమిళనాడులోని కాంచీపురంలో కొలువై ఉంది. కంచిలోని శక్తిపీఠాన్ని నాభిస్థాన శక్తిపీఠం అంటారు. 'క' అంటే సరస్వతి రూపం.. 'మా' అనేది లక్ష్మీదేవి రూపం.. 'అక్షి' అంటే కన్ను అని అర్థం. దీని పూర్తి అర్థం కంచిలో అమ్మవారు.. సరస్వతి లక్ష్మిగా రెండు కన్నులుగా నివసిస్తున్నది అని ప్రతీతి. ఈ దేవి అనుగ్రహాన్ని పొందాలంటే లలితాసహస్రనామ జపం జరపడమే అనువైన మార్గం. దేవి కంచిలో మట్టితో చేసిన శివుని విగ్రహానికి పూజ చేసేదని అప్పుడు శివుడు పెద్ద అలలతో కంబనది రూపంలో వచ్చాడట. దేవిని పరీక్షించేందుకు అలల ఉద్ధృతిని పెంచగా ఆ దేవి తన రెండు చేతులలో విగ్రహాన్ని ఉంచుకుని అలల నుంచి కాపాడిందని ఇక్కడి స్థల పురాణం. దేవి సూదిమొనపై కూర్చొని పంచాగ్నుల మధ్య నిలబడి శివుడిని పూజించగా దానికి సంతసించి ఆమె ఎదుట ప్రత్యక్షమై వివాహమాడినట్లు ప్రతీత్నికామాక్షి దేవి ఆలయాన్ని గాయత్రీ మండపంగా పిలుస్తారు. ఇక్కడ అమ్మవారు శ్రీకామాక్షి, శ్రీబిలహాసం, శ్రీచక్రం అనే మూడు రూపాలలో దర్శనమిస్తారు. ఆలయంలోని అమ్మవారి విగ్రహం పద్మాసనంపై కూర్చొనట్లు మలిచారు. దేవి తన చేతులతో పాశం, అంకుశం, పుష్పబాణం, చెరకుగడలతో దర్శనమిస్తుంది. ఈ రూపంలో ఉన్న అమ్మవారిని దర్శనం చేసుకుంటే శాంతి, సౌభాగ్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం.ఇక్కడి అమ్మవారు చాలా ఉగ్రరూపంలో బలి కోరుతుండటంతో.. ఆదిశంకరాచార్యులు అమ్మవారి ఉగ్రత తగ్గించేందుకు శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించారని చెబుతారు. ఇక్కడ ఆ శ్రీచక్రానికి పూజలు జరుగుతాయి. అమ్మవారిని ఈ దేవాలయ ప్రాంగణం వీడి వెళ్లొద్దని ఆదిశంకరాచార్యులు అభ్యర్థించిన కారణంగా ఉత్సవ కామాక్షి ప్రాంగణంలోనే ఉన్న ఆయన అనుమతి తీసుకుని ఉత్సవాలకు దేవాలయ ప్రాంగణం నుంచి బయటకు వస్తుందని మరో కథ ప్రాచుర్యంలో ఉంది. ఈ కోవెల ప్రాంగణం చాలా విశాలంగా ప్రశాంత వాతావరణంలో నెలకొని ఉంది. ఇక్కడ ప్రతిరోజూ ప్రాతఃకాలంలో శ్రీకామాక్షి దేవి ఉత్సవమూర్తిని మేలుకొలిపి నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చి ఉత్సవమూర్తిని పల్లకిలో ప్రదక్షిణగా ఆలయంలోకి తీసుకుని వస్తారు. ఆ తర్వాత అమ్మవారి ఎదురుగా గోపూజ చేస్తారు. అనంతరం అమ్మవారి ద్వారానికి ఉన్న తెర తొలగించి హారతి ఇస్తారు. ఆ సమయంలో భక్తులు అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకోవచ్చు.కామాక్షీదేవి ఇక్కడ ఐదు రూపాల్లో కొలువై ఉన్నారు. గాయత్రీ మంటపంలో కొలువై ఉన్న అమ్మవారిని మూలదేవతగా పరిగణిస్తారు. ఈ మండపంలో నాలుగు గోడలను నాలుగా వేదాలుగా, 24స్తంభాలను గాయత్రీ మంత్రంలోని 24 అక్షరాలుగా భావిస్తారు. తపో కామాక్షి, అంజనా కామాక్షి, స్వర్ణ కామాక్షి, ఉత్సవ కామాక్షి అనే మరో నాలుగు రూపాల్లో ఇక్కడ దేవి కొలువై ఉన్నారు. అమ్మవారికి పౌర్ణమి రోజున నవావర్ణ పూజ, ప్రతీ బుధవారం చందనకాపు పూజ (చందనాలంకారం), రోజూ మూడు సార్లు అభిషేకం నిర్వహిస్తారు.

కుంకుమార్చన, దేవి అలంకరణ చేస్తారు.నవరాత్రులను మూడు విభాలుగా విభజించి అమ్మవారిని పూజిస్తారు. మొదటి మూడు రోజులు దుర్గాదేవిని, తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవిని, చివరి మూడు రోజులు సరస్వతీ దేవిని శాస్త్రోక్తంగా ఆరాధిస్తారు. ఆ సయమంలో కన్య(బాలిక), సుహాసిని(వివాహిత)పూజలను విశేషంగా చేస్తారు. వీరిని పూజిస్తే అమ్మవారిని పూజించినట్లే అని భావిస్తారు. దేవీ నవరాత్రులలో ఏ కొత్త కార్యక్రమం మొదలుపెట్టినా అది విజయవంతం అవుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.గోవు, గజశాల.. ఆలయంలోని కుడివైపున గజరాజుల కోసం ప్రత్యేకంగా ఓ షెడ్డు ఉంది.ప్రతీ రోజు ఉదయం గోపూజ, గజపూజను ఉదయం 5 గంటలకు నిర్వహిస్తారు.దర్శన వేళలు ..ప్రతీరోజూ ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ.. తిరిగి 4 గంటల నుంచి రాత్రి 8.30వరకుఎలా వెళ్లాలి.. కాంచీపురానికి బస్సు, రైలు మార్గాల్లో చేరుకోవచ్చు.బస్సు మార్గమైతే.. కాంచీపురానికి వెళ్లేందుకు ముందుగా కర్నూలు మీదుగా తిరుపతి చేరుకుని అక్కడ్నుంచి వెళ్లవచ్చు. తిరుపతి నుంచి కంచికి నేరుగా బస్సులు ఉన్నాయి. హైదరాబాద్ నుంచి నేరుగా చెన్నై వెళ్లి అక్కడ్నుంచి కోయంబేడ్ బస్‌స్టేషన్ నుంచి కంచికి బస్సులో వెళ్లవచ్చు.రైలు మార్గంలో వెళ్లాలంటే.. కర్నూలు మీదుగా చెన్నై వెళ్లే కాచిగూడ ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్, వారంలో ఒక్కసారి ఉండే స్పెషల్ ట్రైన్ ద్వారా వెళ్లొచ్చు. అరక్కోణం స్టేషన్‌లో దిగి అక్కడ్నుంచి కంచి వెళ్లాలి. లేదా నేరుగా చెన్నై వెళ్లి అక్కడ్నుంచి లోకల్ ట్రైన్ ద్వారా చేరుకోవచ్చు. మరోమార్గం తిరుపతికి నేరుగా ట్రైన్‌లో వెళ్లి అక్కడ్నుంచి పుదుచ్చేరి వెళ్లే రైలులో కంచికి వెళ్లొచ్చు.చెన్నై విమానాశ్రయం నుంచి ప్రైవేటు వాహనాల ద్వారా కంచి చేరుకోవచ్చు.



## 37 మందిని ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సల కోసం లయన్స్ కంటి ఆసుపత్రి రేకుర్తికి తరలింపు.



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని పలు గ్రామాల నుంచి లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు,లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్.పూదరి దత్తాగౌడ్ సహకారంతో 37 మందిని ఉచిత కంటి శుక్ల%శీ% శస్త్ర చికిత్సల కోసం లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ కు శుక్రవారం రోజున తరలించారు.వీరికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారు.ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320%+% ఛార్టర్డ్ గవర్నర్ రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ లయన్ చిదుర సురేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్ బుద్దార్తి సతీష్ కుమార్,లయన్ అబ్దుల్ వాసే మంథని,విజన్ కేర్ రాయల్ ఆప్టికల్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు

## - ఏజెన్సీలో ఉద్యోగాలలో అరుదైన రికార్డు

### - గ్రామానికి పేరు తెచ్చినందుకు గ్రామస్థుల అభినందనలు.

**భద్రాచలం (ప్రశ్న న్యూస్)** ఒక్క ఉద్యోగం కోసం అనేకమంది విద్యార్థులు లక్షలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ సెంటర్లలో సంవత్సరాల పాటు కోచింగ్ లు తీసుకున్న ఉద్యోగాలు సాధించలేని పరిస్థితి ఈ కాలంలో నెలకొంది. ఒక్క ఉద్యోగం వస్తే చాలు జీవితాంతం తన కుటుంబం భరోసాతో బతుకుతుందని ఆశతో అనేకమంది నిరుద్యోగులు ఎదురు చూస్తూ ఉంటారు. ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న ఈ ప్రపంచంలో ఉద్యోగం రావాలంటే చాలా కష్టం. కాని ఒకే సారి నాలుగు ఉద్యోగాలు(జూనియర్ లెక్చరర్, టీజీటీ -ఇంగ్లీష్, టీజీటీ - మ్యాస్, పిజీటీ - ఇంగ్లీష్) వచ్చాయంటే నమ్మశక్యంగా అనిపించదు. అదికూడా ఏజెన్సీ ప్రాంతంలో కూలీ పని చేసే ఇంట్లో ఆడబిడ్డకు ఇటువంటి అరుదైన అవకాశం వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలోని పినపాక నియోజకవర్గం, కరకగూడెం మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన మలకం రమాదేవి చదువుతున్న సమయంలో తండ్రిని కోల్పోయింది. ఎన్ని కష్టాలు వచ్చినా చదువును విడవకుండా పట్టుదలతో, అకుంటితదీక్షతో తన చదువును కొనసాగించింది. భద్రాచలం ఏజెన్సీ బి ఎడ్ పూర్తి చేసుకొని ఉద్యోగమే లక్ష్యంగా చదువుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గురుకుల ఫలితాల్లో పిజి మరియు జె ఎల్ లు ఏకకాలంలో ఉద్యోగాలు సాధించింది. ఒకేసారి రమాదేవి నాలుగు ఉద్యోగాలు రావడంతో గ్రామ ప్రజలు ఆమెను అభినందించారు.



### కూనవరం మాజీ సర్పంచ్ ఏనిక ప్రసాద్ అభినందన..

ఇష్టపడి చదివితే ఎవరైనా ఉద్యోగాలు సాధించవచ్చునని, అందుకు రమాదేవి నిదర్శనమని కూనవరం మాజీ సర్పంచ్ ఎన్నిక ప్రసాద్ అన్నారు. ఆదివాసి బిడ్డను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది అనేక ఉన్నత శిఖరాలు సాధించేందుకు ముందడుగు వేయాలని, ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు అర్హత పొందిన రమాదేవిని ఆయన అభినందించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెూమియోపతి వైద్యులు.

## విద్యార్థుల కోసం హెల్త్ క్యాంపు నిర్వహించారు



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలో ఆయుష్ డిపార్ట్మెంట్ , హెూమియో డిస్పెన్సరీ అడవి శ్రీరాంపూర్ డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో . డాక్టర్ కేశవరెడ్డి , డాక్టర్ శ్రీవాణి , ఫార్మసిస్ట్ సుధాకర్,



స్టాఫ్ కృష్ణమూర్తి లక్ష్మి కార్లు పాల్గొని పాఠశాల విద్యార్థులు, సిబ్బంది బయట నుండి వచ్చినటువంటి పేషెంట్స్ మొత్తంగా నూట ఎనభై మంది పేషెంట్సను ఈరోజు చూడడం జరిగింది. ఇందులో భాగంగా స్కిన్ ఎలర్జీస్, ఆర్థరైటిస్ అస్తమాకు సంబంధించినటువంటి సమస్యలకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం. ఎం శ్రీనివాస్ , రవికుమార్, %ణతీ%. దొమ్మటి రవి,రాజి రెడ్డి , ఎం. రవి, మహేందర్ శారద సంపత్ వినీత ఉమా సుందరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీధర్ బాబు కృషితో గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయి

### మంథని ఎంపీపీ కొండ శంకర్



మంథని( ప్రశ్న న్యూస్ ) శ్రీధర్ బాబు కృషితో గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయని మంథని ఎంపీపీ కొండా శంకర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఖాన్సాయిపేట సూరయాపల్లి గద్దలపల్లి గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. రాబోయే రోజులలో గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయని వారన్నారు. నిరంతరం మంత్రి శ్రీధర్ బాబు మంథని అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి , మండల అధ్యక్షులు ఆయలి ప్రసాద్,ఎస్ సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ముఖ్యనాయకులు, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు

### ఇంటర్మీడియట్ విద్యాధికారి- సత్యనారాయణ

**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఇంగ్లీష్ ,పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 6587 గాను 6208 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 651 గాను 592 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో ఈ రోజు హాజరు శాతం 94 % గా నమోదైంది. ఈ సంవత్సరం కూడా నిమిషం నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు.

జిల్లాలో ఉన్న రామాయంపేట చేగుంట కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, పాపన్నపేట టేక్మాల్ అల్లాదుర్గ్ పెద్ద శంకరంపేట్ జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, జిల్లా లో ఉన్న కొల్చారం కౌడిపల్లీ నర్సాపూర్ పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారనీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులు యువకులు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు బాగుంటుంది

### మంథని ఎంపీపీ కొండా శంకర్



మంథని (ప్రశ్న న్యూస్ ) విద్యార్థులు యువకులు క్రీడల్లో నైపుణ్యం సాధిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని ఎంపీపీ కొండా శంకర్ అన్నారు. శుక్రవారం మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో ప్రారంభమైన ఈపిఎల్10 క్రికెట్ టోర్నమెంట్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువకులు విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని వారు అన్నారు. చదువుతోపాటు క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు స్నేహముతో పాటు ఐకమత్యం కు బాటలు వేస్తాయని వారు తెలిపారు.ఈపీఎల్ పదవసారి నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ ఎం పి టి సి చైతన్య ప్రభాకర్ రెడ్డి మాజీ ఉప సర్పంచు పెరవెన రాజేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బత్తిని నర్సయ్య కు ఆర్థిక సాయం అందజేసిన వెంకటరమణారెడ్డి



**మంథని (ప్రశ్న న్యూస్ )** కల్వచర్ల గ్రామానికి చెందిన బత్తిని నర్సయ్య డయాలసిస్ [illegible] బాధపడుతున్నారానే విషయం తెలియగానే మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి సహాయం చేయాలని నిర్ణయం తీసుకొని లైన్స్ క్లబ్ సెంటినరికాలనీ వారి దృష్టికి తీసుకొచ్చిన వెంటనే లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ బెల్లం శ్రీనివాస్ స్పందించి సహాయం చేయడానికి ముందుకు రాగా వెంటనే మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో వారి కుటుంబానికి 5000రూపాయలు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సభ్యులు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సహాయం చేయడానికి వీలైనంతవరకు సిద్ధంగా ఉంటారని ,విషయం తెలిపిన వెంటనే స్పందించిన లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ బెల్లం శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ మేటిగడ్డ యాత్ర.. హంతకుల సంతాప సభ

### అవినీతి చేసి సిగ్గు లేకుండా విమర్శలా?
### కాళేశ్వరం పచ్చి మోసపూరిత ప్రాజెక్ట్
### మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హఫీజ్ మండిపాటు



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** హంతకులు హతుని సంతాప సభ జరిపినట్టుగా బీ ఆర్ ఎస్ మేటిగడ్డ యాత్ర ఉందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హఫీజ్ అభివర్ణించారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడారు. బీ ఆర్ ఎస్ అవినీతికి మేటిగడ్డ ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన అన్నారు. అవినీతి మత్తులో జోగిన కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. బీ ఆర్ ఎస్ పాలన ప్రజాస్వామ్య స్ఫూర్తిని విస్మరించిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా కాలరాయాలని దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే ఎన్నో ప్రాజెక్ట్ లు కట్టారని, వాటితో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఒక్క ప్రాజెక్ట్ కూడా ఇలా కుంగి పోలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మేకల రవి, రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయితీ సిబ్బందిని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

### మార్చి 5 వ తేదీన వరకు పెండింగ్ జీతాలు చెల్లించక పోతే గ్రామాలలో పనులు ఆపేస్తాము
### ఏడుపాయల డ్యూటీలు చేయమని
### గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని
### గుర్తింపు కార్డులు ఇవ్వాలని
### మెదక్ జాయింట్ కలెక్టర్ రమేష్ కి సీఐటీయూ వినతి పత్రం.



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కోశాధికారి,గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కడారి నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్ర వారం మెదక్ కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ రమేష్ కి సీఐటీయూ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు . కలెక్టర్ కమీషనర్ తో మాట్లాడాతానని చెప్పారు.ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది కి రాష్ట్ర ప్రభుత్వం గత 4 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉంటే ఏమి తిని గ్రామాలలో ఎలా పని చేస్తారని ఆమె ప్రశ్నించారు. అప్పులు చేసిన ఎవరు ఇవ్వడం లేదని కుటుంబ జీవనం ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న రాని ఆమె అవేదన వ్యక్తం చేశారు. వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు .గ్రామ పంచాయితీ సిబ్బంది ఆకలి కేకలు రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులకు మాత్రం ఒకటవ తేదీన జీతాలు ప్రతినెలా చెల్లుతుందని ,గ్రామాలలో సేవలు అందిస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బంది కి మాత్రం చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర బడ్జెట్ లేదా అని మంది పడ్డారు. కొన్ని గ్రామాలలో వర్కర్ల పై అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజనానికి గంట సమయం కూడా ఇవ్వడం లేదని అన్నారు.తినడానికి టైంకేటాయించాలనన్నారు. పాత వరినింతోలగిస్తే ఊరుకోబోమని ఆమె హెచ్చరించారు. జీతాలు పెండింగ్ లో ఉన్న ఏడుపాయల జాతర డ్యూటీలు చేయమని అంటే మేము జీతాలు చెల్లించే వరకు ఏడుపాయల డ్యూటీలు చేయమని అన్నారు.మార్చి 5 వ తేదీ నాటికి పెండింగ్ జీతాలు చెల్లించాలని, లేని పక్షంలో లో 6 వ తేదీ నుండి జిల్లాలో పారిశుద్ధ పనులు ఆపే స్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికే కార్మికులు చాలా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించలేక ఆందోళన పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. 5 వ తేదీ లోపు జీతాలు వస్తేనే ఏడుపాయల డ్యూటీలు చేస్తామని అన్నారు. అక్కడ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలనికార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతినెల కార్మికులకు సబ్బులు, నూనెలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయితీ నాయకులు శేఖర్, పద్మారావు ,సిద్దిరాములు, సత్యం, ఎళ్ళం, సమేల్, లింగం, రాజు, సాయిలు ,నర్సింలు ,స్వామి, తదితరులున్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షలది కోట్ల అవినీతి సొమ్మును కక్కిస్తాం..!!

### మెదక్ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండిపడ్డారు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం, మేడిగడ్డ, ధరణి పేరుతో ప్రజా ధనాన్ని, పేద ప్రజల భూములను దోచుకున్నారు. ప్రాజెక్టులు మరమ్మతులు కుడా చేయలేదు అన్ని ఆరోపించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని రద్దుచేసి విచారణ జరిపించాలని అన్నారు. టిఆర్ఎస్ పార్టీకి గత పది సంవత్సరాల కాలంలో 1000 కోట్ల రూపాయలు ఎలా వచ్చాయి. సొంత విమానము కొనుగోలు చేసుకునే స్థాయికి ఎదిగిందంటే ఎంత అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు అన్ని ప్రశ్నించారు. పథకాలు, అభివృద్ధి పేరుతో రైతులను విద్యావ్యవస్థను, వైద్య వ్యవస్థను మోసం చేసింది అని అన్నారు. ఇక్కడ కెసిఆర్ సొంత జిల్లా మెదక్ ఎంతో అభివృద్ధి చెందిందో చూస్తే అర్థమవుతుంది. కేటీఆర్ నర్సాపూర్ కు రండి మీ యొక్క అవినీతి అక్రమాలు చూపించడానికి సిద్ధంగా ఉన్నాం అన్ని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి నీటి ప్రాజెక్ట్ ల పైన ఎలాంటి చిత్తశుద్ధి లేదు. అందుకే ఏ ఒక్కటి సక్రమంగా పూర్తి చేయలేదు.మేడిగడ్డను గతంలోనే కేసీఆర్ ఎన్నో సార్లు చూశారన్నారు. కేటీఆర్ అక్కడికి వెళ్లి ఏమి చేస్తారని, మేడిగడ్డ కుంగలేదని అని చెబుతారా? అని ప్రశ్నించారు. వాస్త వాలు కళ్లకు కనిపిస్తునే ఉన్నాయన్నారు.ఆర్థిక అరాచకత్వంతో రాష్ట్ర బడ్జెట్ ను స్వలాభానికి , అనుయాయులైన ధనికులకోసం ఇష్టానుసారంగా అనవసరమైన వాటికోసం , కమీషన్ల కక్కుర్తికోసం కేటాయింపులు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి తెలంగాణా రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి భవిష్యత్తును అంధకారం చేసింది కెసిఆర్ ప్రభుత్వం అన్ని అన్నారు.

# వీరుల త్యాగం వెలకట్టలేనిది.!

**వర్గీకరణ సాధించేవరకు ఉద్యమం ఆగదు.**
**ఎమ్మార్పీఎస్ నాయకులు పుర్ర మహేష్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** నేడు మాదిగల అమరవీరుల దినోత్సవం సందర్భంగా కొల్చారం మండలం సంగాయిపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద, వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, పుర్ర మహేష్ మాట్లాడుతూ, మాదిగ అమరవీరుల త్యాగాల వల్లే మాదిగలకు సమాజంలో గుర్తింపు గౌరవం వచ్చిందని అన్నారు, దేశంలో అనేక సామాజిక కుల, వర్గ, ఉద్యమాలకు, మాతృ సంస్థగా నిలిచింది దండోరా ఉద్యమమని అన్నారు,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకై 29 సంవత్సరాలుగా జరుగుతున్న సుదీర్ఘ ఉద్యమ ప్రయాణంలో 18 మంది అమరవీరులు నేల నేలకొరిగారు, జాతి కోసం ప్రాణాలర్పించారు, మా చిరకాల ఆశ, ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ, మేడి పాపన్న ఉద్యమ బాటలో నడుస్తామన్నారు ఈ కార్యక్రమంలో పుర్ర మల్లయ్య, బత్తిని మహేష్, పుర్ర జాన్, చిన్నిగారి ప్రతాప్, జి కుమార్, పుర్ర మధు, తదితరులు పాల్గొన్నారు,

# నీటి ఎద్దడి పై యాక్షన్ ప్లాన్ గ్రామ కార్యదర్శులు ఏర్పాటు చేయాలి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల మండల అభివృద్ధి కార్యాలయం లో సమావేశ మందిరం నందు మండల సెక్రెటరీలతో ఆయా గ్రామాలలో నీటి ఎద్దడి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలంటూ సమావేశంలో వారికి పలు సూచనలు చేసిన ధర్పల్లి ఎంపీడీవో బాలకృష్ణ. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజేష్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలి అలాగే ఏ రకమైన లోటుపాట్లు లేకుండా గ్రామన్ని అన్ని విధాల చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ధర్పల్లి మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ ముందుగా తాగునీటి ఎద్దడి కాకుండా చూసుకోవాలన్నారు. సర్పంచులు లేని లోటు రాకుండా చూసుకోవాలని ఒకవేళ చాలా నిధులు సరిపోకుంటే మాకు సమాచారం ఇస్తే వాటిని సమకూరుస్తామని ఆయన అన్నారు. జీపీ నిధులే కాకుండా ఇంకా ఎక్కువ ఖర్చు అయితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆ నిధులు కూడా మంజూరు చేసుకోవచ్చని పనులపై అశ్రద్ధ కనిపియోద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీ ఓ రాజేష్, ఎమ్మార్వో మాలతి, ఏవో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు

# మిలటరీ సిబ్బందికి యోగ శిక్షణ

**యోగాతో మానసిక, శారీరక దృఢత్వం**
**: యోగ గురు ఆలే సత్తయ్య**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తిరుమలగిరి మిలిటరీ కాలేజ్ లోని మిలిటరీ సిబ్బందికి యోగా గురు ఆలే సత్తయ్య ఆధ్వర్యంలో యోగాసనాలు ధ్యానం ప్రాయాణాయానాలపై శిక్షణ ఇచ్చారు. ఈ



సందర్భంగా మిలటరీ సిబ్బంది యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన పద్ధతులను నేర్చుకున్నారు. ఆలే సత్తయ్య మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల శరీరం దృఢంగా ఆరోగ్యవంతంగా అవుతుందని ప్రాణయానం, ధ్యానం చేయడం వల్ల నాడీ వ్యవస్థ మనస్సు నిశ్చలంగా ఉంటాయన్నారు. ప్రతి వ్యక్తి తన శారీర ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి ఉంటే అరగంట యోగాసనాలు ప్రాణాయామం ధ్యానం చేస్తే జీవితంలో ఆసుపత్రి మొఖం చూడవలసిన అవసరం ఉండదు అన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** మహాశివరాత్రిని పురస్కరించుకని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు (01. నుండి .11 వరకు) నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.

కాగా ఈ ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఈ ప్రారంభపూజలలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణిరెడ్డి దంపతులు, కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు విరూపాక్షయ్యస్వామి, శ్రీమతి ఎం. విజయలక్ష్మి శ్రీ మతి సూరిశెట్టి మాధవీలత, ప్రత్యేక ఆహ్వానితులు బి. రామమోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**యాగశాల ప్రవేశం :**ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి, స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేశారు.

వేదస్వస్తి:ఆలయప్రవేశం చేసిన వెంటనే వేదపండితులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.

**శివసంకల్పం:** వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యుల ( అధ్యాపకులు) వారు లోకక్షేమాన్ని కాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు. దీనికే శివసంకల్పం అని పేరు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన, ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు సంకల్పపఠనం చేశారు.

**పుణ్యాహవచనం :**గణపతిపూజ తరువాత పుణ్యాహవచనం జరిపించబడింది. వృద్ధి మరియు అభ్యుదయాల కోసం ఈ పుణ్యహవచనం జరిపించబడింది.

**చండీశ్వరపూజ :**సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈ బ్రహ్మోత్సవాలు సృష్టికర్త అయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో, క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలలో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది. అందుకే



యాగశాల ప్రవేశం తరువాత చండీశ్వరుని ప్రత్యేకంగా పూజాదికాలు జరపించడం సంప్రదాయం.

**కంకణ పూజ, కంకణధారణ:** చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షాబంధనాలకు) శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత కంకణధారణ జరిపించబడింది.

**ఋత్విగ్వరణం:**కంకణధారణ తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది. బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.

**అఖండస్థాపన :**ఋత్విగ్వరణం తరువాత అఖండదీపస్థాపన చేయబడింది. అనంతరం వాస్తుపూజ చేయబడింది. తరువాత వాస్తు హెూమం నిర్వహించబడింది.

**రుద్రకలశస్థాపన:**వాస్తు హెూమం తరువాత మండపారాధన చేసి రుద్ర కలశస్థాపన చేయబడింది. కలశస్థాపన తరువాత కలశార్చన జరిపించబడింది. తరువాత పంచావరణార్చనలు నిర్వహించబడ్డాయి. అనంతరం లోకకల్యాణం కోసం జపానుష్ఠానాలు జరిపించబడ్డాయి.

**అంకురార్పణ:**బ్రహ్మోత్సవాల మొదటిరోజు సాయంకాలం జరిగే అంకురార్పణకు ఎంతో విశేషముంది. ఈ కార్యక్రమములో ఆలయ ప్రాంగణంలోని నిర్ణీత పునీత ప్రదేశములోని మట్టిని సేకరించి యాగశాలకు తీసుకువస్తారు. దీనినే " మృత్సంగ్రహణం" అంటారు. తరువాత ఈ మట్టిని తొమ్మిది పాలికలలో (మూకుళ్ళలో) నింపి, దాంట్లో నవధాన్యాలను పోసి, ఆ మట్టిలో మొలకెత్తించే పనిని ప్రారంభిస్తారు. ఈ అంకురారోపణ కార్యక్రమానికి చంద్రుడు అధిపతి, శుక్లపక్ష



చంద్రునివలే పాలికలలోని నవధ్యానాలు సైతం దినదినాభివృద్ధి చెందాలని ప్రార్థిస్తారు. పాలికలలో రోజూ నీరు పోసి నవధాన్యాలు పచ్చగా మొలకెత్తేలా చూస్తారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కాబట్టే దీనికి అంకురార్పణ అని పేరు.

**ధ్వజారోహణ :**బ్రహ్మోత్సవాలలో మొదటిరోజు సాయంకాలం జరిగే ఈ ధ్వజారోహణకు ఎంతో ప్రాముఖ్యత వుంది. ఆలయప్రాంగణంలో ప్రధాన ధ్వజస్తంభం మీద పతాకావిష్కరణ చేయడమే ఈ ధ్వజారోహణ. ఈ కార్యక్రమంలో ఒక కొత్త వస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని చిత్రీకరిస్తారు. దీనికే నంది ధ్వజపటం అని పేరు. దీనిని ధ్వజస్తంభం మీద కట్టేందుకు నూలుతో చేసిన ప్రత్యేక తాడును సిద్ధం చేస్తారు. తరువాత నందిధ్వజపటాన్ని ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తెచ్చి చండీశ్వరస్వామి సమక్షములో పూజాదికాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమములోనే భేరీపూజ కూడా నిర్వహించబడుతుంది. ఈ భేరీపూజలో డోలు వాద్యానికి పూజదికాలు జరుగుతాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల ఆలాపనతో ఆయాదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు.

చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే ఈ సంధిపతాకమే సకల దేవతలకు, యక్ష, గంధర్వ గణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి, రోజూ పద్ధతి ప్రకారంగా వారికి నివేదన సమర్పిస్తారు. బ్రహ్మోత్సవ సమయములో దేవతలంతా క్షేత్రంలోనే వుంటూ ఉత్సవాన్ని తిలకిస్తారని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి.

# శ్రీశైల స్వామిఅమ్మవార్లకు శ్రీకాళహస్తి దేవస్థానం తరుపున పట్టువస్త్రాలు సమర్పణ

**ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న శ్రీకాళహస్తి అధికారులు**
**ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఈవో పెద్దిరాజు అధికారులు**

**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)**శ్రీశైలం మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమైనాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు శ్రీకాళహస్తీ దేవస్థానం తరుపున కాళహస్తి ఈవో నాగేశ్వరరావు దంపతులు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న శ్రీకాళహస్తి దేవస్థానం అర్చకులకు ఈవో నాగేశ్వరరావుకు శ్రీశైలం ఆలయ ఈవో పెద్దిరాజు,అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల పట్టువస్త్రాలకు శ్రీశైల దేవస్తానం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు



మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రదక్షణలు నిర్వహించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారికి శాస్త్రోక్తంగా పట్టు వస్త్రాలు సమర్పించారు అమ్మవారి ఆశీర్వచన మండపంలో శ్రీశైలం దేవస్థానం ఈవో పెద్దిరాజు, శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో నాగేశ్వరరావు,అర్చకులు,అధికారులకు శ్రీస్వామి



అమ్మవార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డు ప్రసాదాలను శ్రీస్వామి అమ్మవారి చిత్రపటాన్ని అందించగా అర్చకులు వేదపండితులు శాస్త్రోక్తంగా వేద ఆశీర్వచనలిచ్చి దీవించారు అనంతరం తిరిగి శ్రీశైలం ఈవో పెద్దిరాజు దంపతులకు శ్రీకాళహస్తి ఈవో నాగేశ్వరరావు శేష వస్త్రాలతో సత్కరించారు.

# తూముకుంట మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాన్ని బహిష్కరించిన కౌన్సర్లు

**- తూంకుంట మున్సిపాలిటీలో అభివృద్ధి కంటే అక్రమాలే అధికం - దేవాలయ భూముల అన్యాక్రాంతం పై ధ్వజమెత్తిన కౌన్సిలర్లు**
**- ఆలీబాబా అరడజను దొంగలంటూ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన కౌన్సిలర్లు**

శామీర్ పేట(ప్రశ్న న్యూస్) నాలుగు సంవత్సరాలుగా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కంటే అక్రమాలే ఎక్కువగా జరిగాయంటూ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తూంకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు అధ్యక్షతన బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా పోలీసు బందోబస్తు మధ్య బడ్జెట్ సమావేశం నిర్వహించడంతోనే ఎంతటి అవినీతి జరిగిందో అర్థం అవుతుందని కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి మండిపడ్డారు. అధికారులను అడ్డం పెట్టుకొని కొందరు దేవరయంజాల్ దేవాలయ భూములు యదేచ్ఛగా కబ్జా చేసి, పాపం మూట కట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయ భూముల్లో ఇస్తారాజ్యంగా ఎలాంటి అనుమతులు లేకుండా గోదాములు వెలిశాయని, కమిషన్లకు కక్కుర్తితో మున్సిపాలిటీ ఖజానాకు గండి కొట్టి జేబులు నింపుకుంటున్నారని కౌన్సిలర్లు విరుచుకుపడ్డారు.

మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎన్నో తీర్మానాలు చేసినా ఇంతవరకు ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అనుమతులు లేని నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని, కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. వాడి వేడిగా జరిగిన బడ్జెట్ సమావేశంలో అసహనం కోల్పోయిన కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం నుండి బయటకు వెళ్లిపోయారు. ఆలీబాబా అరడజను దొంగలు అంటూ నినాదాలు చేస్తూ తుంకుంటా మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పై విషయాలను వెల్లడించారు. తూంకుంట మున్సిపాలిటీ పనితీరు




ఆలీబాబా అరడజను దొంగలుగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి తప్ప అక్రమాలకు తావు లేకుండా చూస్తామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో తుంకుంట మున్సిపాలిటీ కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సింగిరెడ్డి రజిని వేణుగోపాల్ రెడ్డి, పోలమల్ల పాండు, ఉమా శ్రీనివాస్, బొల్లబోయిన రాజు యాదవ్, లక్ష్మి, ఎద్దు లక్ష్మి, కోమటిపల్లి సురేష్, కె. నర్సింగ్ రావు, బి.యాదమ్మ పాల్గొన్నారు.

# నీళ్లే ఎజెండాగా ఎన్నికల సమరం

కావొస్తున్నా- ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు- నినాదం మార్మోగుతూనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాటర్ వార్ ఓ రేంజ్ కి వెళ్లింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను టార్గెట్‌గా చేసుకొని విమర్శలు చేస్తోంది. ఇప్పుడు అదే ప్రాజెక్టును ఆయుధంగా చేసుకొని హస్తం పార్టీపై కౌంటర్ అటాక్ ప్రారంభించింది గులాబీ పార్టీ. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్ కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. ఇదే సమయంలో నీటి పోరు యాత్రలో భాగంగా కరీంనగర్‌లో భారీ బహిరంగ సభకు కూడా ప్లాన్ చేసినట్లుగా తెలుస్తోంది.

## పార్లమెంట్ ఎన్నికలకు ప్రజల వద్దకు నీళ్ల అజెండాతో

పార్లమెంటుకు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజాక్షేత్రంలోకి దిగనుంది. బహుశా ఎన్నికలయ్యేంత వరకు ఈ కార్యాచరణ కొనసాగుతుందని అంచనా. కృష్ణా జలాల వినియోగంపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఇటీవల నల్లగొండలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గిన కాంగ్రెస్ కృష్ణా జలాలపై హక్కులను కోల్పోయేలా చేసిందని ఆరోపించింది. ఈ విషయంలో కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నీటి పోరు యాత్రలకు పిలుపునిచ్చింది బీఆర్ఎస్. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసింది. అయితే.. ఈ ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తింది. కాళేశ్వరం బీఆర్ఎస్ అవినీతికి పెద్ద ప్రాజెక్ట్. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజెప్పాలి' అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి బ్యారేజీలోని లోపాలను ఎత్తిచూపారు.

## కాంగ్రెస్ చేస్తున్న వ్యతిరేక ప్రచారాన్నే ప్లస్‌గా మార్చుకునే వ్యూహం

కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మేడిగడ్డ మాత్రమే కాదని, ప్రాజెక్టులో ఇది ఒక బ్యారేజీ మాత్రమేనని చెబుతోంది బీఆర్ఎస్. ఈ క్రమంలోనే మార్చి ఒకటో తేదీ నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది బీఆర్ఎస్. 150 నుంచి 200 మంది బీఆర్ఎస్ ప్రతినిధులతో మేడిగడ్డను సందర్శించి వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని ప్రకటించారు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అంతేకాదు తమ వెంట సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఎవరైనా రావొచ్చని పిలుపునిచ్చారు. కానీ కేసీఆర్ ను తీసుకెళ్లాలని కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందన్న విమర్శలు చేస్తున్న ప్రభుత్వం ఎలాంటి విచారణ అయినా జరుపుకోవచ్చని ప్రకటించింది బీఆర్ఎస్. మేడిగడ్డలో కొంత భాగం దెబ్బతిన్నప్పటికీ నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందంటున్న గులాబీ పార్టీ.. ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టాలని హితవు పలుకుతోంది.

## కరీంనగర్‌లో నీటిపోరు బహిరంగసభతో ఎన్నికల సన్నాహం

గోదావరి జలాల వినియోగంపై చేపట్టనున్న నీటి పోరు యాత్రలో భాగంగా మార్చి 10న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ సభ ద్వారా పార్లమెంట్ ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించనున్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లేలా దశలవారీ కార్యక్రమాలకు పిలుపిచ్చింది. మేడిగడ్డ తర్వాత మిగతా బ్యారేజీలు, రిజర్వాయర్లను కూడా సందర్శించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎలా చూసినా బీఆర్ఎస్ ఈ సారి నీళ్లతో ఓట్ల పంట పండించాలని అనుకుంటుంది. కానీ ఆ సెంటిమెంట్ రేపడం అంత తేలికైన విషయం కాదు. ఎందుకంటే ఇప్పుడు తెలంగాణ స్వయం పాలనలో ఉంది.

# బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో భారీ పేలుడు

సీఎం సిద్ధరామయ్య అధికారికంగా ప్రకటించారు. అయితే ఓ వ్యక్తి రామేశ్వరం కేఫ్‌లో బ్యాగును ఉంచి వెళ్లిన దృశ్యాలు అక్కడ ఉన్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ కావడం ఈ కేసులో కీలకంగా మారింది. ఇక పేలుడు జరిగిన ప్రాంతంలో నట్లు, బోల్టులు, కరెంటు వైర్లు గుర్తించడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇక కుండనహల్లి ప్రాంతంలో ఉన్న రామేశ్వరం కేఫ్ పేలుడులో గాయపడిన వారి సంఖ్య 9 కి చేరింది. కేఫ్‌లో పేలుడు సంభవించిన వెంటనే హోటల్ సిబ్బంది, కస్టమర్లు, స్థానికులు తీవ్ర భయాందోళనతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీం అధికారులు రామేశ్వరం కేఫ్ దగ్గరికి చేరుకుని ఆధారాలను సేకరించే పనిలో పడ్డారు. భారీ పేలుడు జరిగినా ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇక గాయపడిన వారిని దగ్గర్లో ఉన్న ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇక పేలుడు జరిగిన రామేశ్వరం కేఫ్‌కు కర్ణాటక డీజీపీ డాక్టర్ అలోక్ మోహన్ చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బెంగళూరు పోలీస్ కమిషనర్ బి. దయానంద సహా ఇతర పోలీసుల మాట్లాడారు. పేలుడు జరిగిన ప్రాంతంలో ఫోరెన్సిక్ బృందం ఆధారాలను సేకరించింది.

# మోసం చేసే వాడే మోదీ

పోరాటమన్నారు. ప్రత్యేక హోదా తో పాటు వైఎస్సార్ సంక్షేమ పాలన ప్రతి గడపకు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు.

## ప్రత్యేక హోదా మన హక్కు

తిరుపతిలో ఇదే మైదానం వేదికగా మోడీ హామీ ఇచ్చారని ఆంధ్ర ప్రజల అవేదన నాకు తెలుసు అన్నాడని అధికారం వచ్చిన వెంటనే 10 ఏళ్లు హోదా ఇస్తా అన్నాడన్నారు. ఆంధ్ర రూపు రూపు రేఖలు మారుస్త అన్నాడు కానీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. న్యూ ఢిల్లీ చిన్నబోయే రాజధాని సహకారం అన్నాడు ఆంధ్రలో హార్డ్ వేర్ హబ్ అన్నాడు ఇంధన యూనివర్సిటీ అన్నాడు ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేక పోయాడని విమర్శించారు. ఢిల్లీలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రత్యేక హోదా మన హక్కు అని స్పష్టం చేసారు. హోదా మన హక్కు,పోలవరం మన హక్కు కడప స్టీల్ మన హక్కు, దుగ్గరాజ పట్నం పోర్ట్ మన హక్కు, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ మన హక్కు అన్నారు.

## రాష్ట్ర ప్రజలు ఆలోచన చేయాలి

హక్కుల సాధనలో బాబు,జగన్ విఫలం అయ్యారని.. ఒక్క హక్కు మీద కూడా పోరాటం చేయలేదన్నారు. విభజన జరిగి 10 ఏళ్లు దాటింది ఒక్క హామీ సాధించుకోలేదున్నారు. 15 ఏళు హోదా కావాలని బాబు అడిగారు తర్వాత హోదా అడిగితే జైల్లో పెట్టారు ఊసరవెల్లి లా రంగులు మార్చారు ఈయన రంగులు చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందన్నారు. జగన్ అన్న 25ఎంపీలు కావాలని అడిగారు హోదా కోసం దీక్షలు చేశారు ఎంపీలు రాజీనామా చేస్తే హోదా ఎందుకు రాదో చూద్దాం అన్నాడు పులిలా గర్జించి అధికారం రాగానే పిల్లి అయ్యాడన్నారు. మోడీకి వంగి వంగి దండాలు పెడుతున్నాడని మండిప్డారు. ఒక ముఖ్యమంత్రి 3డీ గ్రాఫిక్స్ చూపించారు, ఒక ముఖ్యమంత్రి 3 రాజధానులు అన్నాడు ఈ పాపం బీజేపీది, బాబుది, జగన్ దన్నారు. రాష్ట్ర అభివృద్ధి 25 ఏళ్లు వెనక్కి పోవడానికి వీళ్ళే కారణం విభజన హామీలు కాదు స్థానిక హామీలు కూడా అమలు కానీ పరిస్థితి ఉందన్నారు.

## ఒక్కహామీని నిలబెట్టుకోవాలేదు

"ఏపీని హార్డ్ వేర్ హబ్‌గా మారుస్తామని, చమురు రిఫైనరీలు ఇస్తామని మోదీ చెప్పారు. వాటిలో ఒక్కమాటా నిలబెట్టుకోలేదు. పదేళ్లుగా ఏపీ ప్రజలను భాజపా మోసం చేసింది. ప్రత్యేక హోదా వచ్చిన రాష్ట్రాలకు పరిశ్రమలు వస్తాయి తద్వారా ఉద్యోగాలు వస్తాయి. మరి ఏపీకి ఏం వచ్చాయి? కనీసం 10 పరిశ్రమలు కూడా రాలేదు. ఉద్యోగాలు దొరక్క యువత పొరుగు రాష్ట్రాలకు వెళు తున్నారు. యువత లేని రాష్ట్రంగా ఏపీ తయారవుతోంది. మెగా డీఎస్సీ అని దగా చేశారు. జాబ్ క్యాలెండర్ అని జగన్ యువతను మోసం చేశారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి ఓట్లు దండుకున్నారే తప్ప ఎవరూ పోరాటం చేయలేదు. ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేత లాంటి నిర్ణయాలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి" అని షర్మిల పిలుపునిచ్చారు.

# ఎరువులు, పురుగుమందులు ఎంఆర్పీ రేట్ల కంటే ఎక్కువ తీసుకుంటే కఠిన చర్యలు

**సి.బెలగల్** సి.బెలగల్ మండలంలోని కొండాపురం, గుండ్రేవుల ముడుమాల గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ గారు ఎరువు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పురుగుమందులను పరీక్షా నిమిత్తం ల్యాబ్ కు పంపునట్లు తెలియజేశారు. అనంతరం డీలర్లతో మాట్లాడుతూ రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని తెలియజేశారు, ఈపాస్ ద్వారా రైతులకు ఎరువులు అందించాలని తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మార్పీ రేట్ల కన్నా అధికంగా అమ్మిన ఎడల వారి పైన చర్య తీసుకోబడుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్షా నిమిత్తం శాంపిల్స్ ని తాడేపల్లిగూడెం, గుంటూరు ,విశాఖపట్నం నకు పంపునట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# త్వరలో రైతు, విద్యా కమిషన్లు ఏర్పాటు

సమీకృత గురుకుల వర్సిటీ సముదాయం ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ధర్నా చౌక్, ప్రజా భవన్ అందుబాటులోకి తెచ్చామని అన్నారు. గత ప్రభుత్వంలోని చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలు భర్తీ చేశామని, యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ నియామకాలు చేపడుతున్నామన్నారు. కౌలు రైతుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామన్న రేవంత్ రైతు భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై చర్చ జరగాలని వ్యాఖ్యానించారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం

శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకంలో రైతులు కొంత ప్రీమియం చెల్లించి చేరాల్సి ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, ఊహించని సంఘటనల వల్ల పంటకు నష్టం జరిగినప్పుడు బీమా తీసుకున్న వ్యక్తికి పరిహారం చెల్లిస్తారు. 2016 జూన్ నుంచి మోదీ సర్కార్ ఈ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పక్కన పెట్టింది. 2020లో ఈ పథకం నుంచి బీఆర్ఎస్ సర్కార్ బయటకొచ్చింది. రైతులు ప్రీమియం చెల్లించడం వల్ల వారిపై భారం ఎక్కువ పడుతుందనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం అప్పట్లో పథకం నుంచి బయటకు వచ్చింది. దీంతో రైతులు ఆకాల వర్షాల వల్ల పంట నష్టపోయినా ఎలాంటి పరిహారం అందటం లేదు. కేసీఆర్ సర్కార్‌పై ఎన్ని విమర్శలు వచ్చినా ఆ పథకాన్ని మళ్లీ తీసుకురాలేదు. రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇది రైతులకు గుడ్ న్యూస్‌గా చెప్పవచ్చు.అటు గత కేసీఆర్ ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చింది. రైతులు ఏదైనా కారణాల వల్ల హఠాన్మరణం చెందితే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు. రైతుల తరపున ప్రభుత్వమే బీమా మొత్తం చెల్లిస్తుంది. దీని వల్ల రైతులపై ఎలాంటి భారం పడదు. కానీ ఈ పథకాన్ని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదు. దీంతో కేసీఆర్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలొచ్చాయి. రైతుబంధు ఇస్తున్నానని చెప్పుకుంటున్న కేసీఆర్, రైతు బీమా, పంట బీమా పథకాలను అమలు చేయడం లేదంటూ ఆరోపించారు. ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబీమా, పంట బీమా పథకాలను కేసీఆర్ అమలు చేయలేదు.

# పేద విద్యార్థులకు పెద్ద చదువులే లక్ష్యం

. 'పేద విద్యార్థులు పెద్ద చదువులు చదవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. 57 నెలలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాం. ఫీజులే కాకుండా వసతి ఖర్చుల కోసం వసతి దీవెన ఇస్తున్నాం. ఇప్పుడు రూ.708.68 కోట్లు ఖాతాల్లో జమ చేస్తాం. జగనన్న విద్యా దీవెనతో ఇప్పటివరకూ రూ.12,610 కోట్లు అందించాం. వసతి దీవెన, విద్యా దీవెన కోసం ఇప్పటివరకూ రూ.18 వేల కోట్లు వెచ్చించాం. ఎన్నడూ లేని విధంగా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. కేవలం పిల్లల చదువుల కోసమే 57 నెలల కాలంలో రూ.73 వేల కోట్లు ఖర్చు చేశాం.' అని జగన్ వివరించారు.

## చదువే గొప్ప ఆస్తి

పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి చదువే అని అందుకే విద్యా రంగం అభివృద్ధికి ఎక్కడా, ఎన్నడూ లేని విధంగా రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. నాడు - నేడుతో స్కూళ్ల రూపురేఖలే మార్చేశామని చెప్పారు. 'మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమంగా ఎదగాలి. ప్రపంచంతో పోటీ పడేలా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం. విద్యార్థులకు ట్యాబ్స్ అందుబాటులోకి తెచ్చి డిజిటల్ పద్ధతిలో వారు పాఠ్యాంశాలు, కోర్సులు నేర్చుకునేలా చర్యలు చేపట్టాం. 57 నెలల కాలంగా జగన్నాథ రథ చక్రాలు ముందుకు సాగుతున్నాయి.' అని పేర్కొన్నారు.

## ప్రతిపక్షాలపై విమర్శలు

ప్రభుత్వ స్కూళ్లల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొస్తే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని సీఎం జగన్ మండిపడ్డారు. విద్యార్థులకు మంచి చేయడం కోసం వారితో యుద్ధం చేయాల్సి వస్తోందని అన్నారు. 'వారి పిల్లలు ఇంగ్లీష్ మీడియంలోనే చదవాలి. మన పిల్లలు చదవొద్దా.?. తెలుగు భాష అంతరించిపోతుందంటూ నానా యాగీ చేస్తున్నారు. పిల్లలకు ట్యాబులు ఇస్తే చెడిపోతారంటూ ప్రచారం చేస్తున్నారు. పేదల పిల్లలు ఎప్పటికీ పేదలుగానే మిగిలిపోవాలన్న పెత్తందారుల మనస్తత్వం గమనించండి. చంద్రబాబు, ఆయన మనుషుల పెత్తందారీ భావజాలాన్ని గమనించండి. పేద పిల్లల భవిష్యత్తు మార్చేందుకు చంద్రబాబు ఎప్పుడైనా ప్రయత్నించారా.? పేద విద్యార్థుల కోసం ఆయన చేసిన మంచి ఏంటి.? ఆయన ఏ రోజైనా ప్రభుత్వ బడులను పట్టించుకున్నారా.? చంద్రబాబు ఆలోచన ఎప్పుడూ ప్రైవేట్ విద్యా సంస్థల కోసమే' అంటూ జగన్ ధ్వజమెత్తారు.ప్రసంగం అనంతరం సీఎం జగన్ జగనన్న విద్యా దీవెన పథకానికి సంబంధించి నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పేర్ని నాని, బొత్స సత్యనారాయణ, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, ఇతర నేతలు, కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, విద్యార్థులు భారీగా సభకు తరలివచ్చారు.

# రాజీనామా చేద్దాం

చేద్దాం. నేను సిరిసిల్లలో పోటీ చేస్తాను. నాపై కేటీఆర్ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. కేటీఆర్ ఓడిపోతే పార్టీ క్లోజ్ చేస్తానంటూ కేసీఆర్ ప్రకటన చేస్తారా.? కేటీఆర్ కు పరిజ్ఞానం లేదు. ఛాలెంజ్ చేసే స్థాయి కేటీఆర్ ది కాదు. ఆయన దగ్గర లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయి. నా దగ్గర డబ్బులు లేవు కానీ క్యారెక్టర్ ఉంది.' అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## సీఎం సవాల్.. కేటీఆర్ ప్రతి సవాల్

అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే ఒక్క లోక్‌సభ సీటు గెల్చుకుని చూపించాలని కేటీఆర్ కు సవాల్ విసిరారు. దీనిపై స్పందించిన కేటీఆర్ రేవంత్ కు దమ్ముంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రావాలని మల్కాజిగిరిలో పోటీ చేద్దామని సవాల్ చేశారు. అది ఆయన సిట్టింగ్ సీటే కదా దమ్ముంటే పోటీకి రావాలన్నారు. తాను సిరిసిల్లలో ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తానన్నారు. ఇద్దరం పదవులకు రాజీనామా చేసి పోటీ చేద్దామని చేసిన ఛాలెంజ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని గెలిచిన ప్రతిసారి మగవాడిని ఓడితే కాదు అంటావా అని సీఎం రేవంత్ ను ఉద్దేశించి కేటీఆర్ ప్రశ్నించారు. కొడంగల్ లో ఓడిపోయినప్పుడు మగాడివి కాదా అని మండిపడ్డారు. 'మగాడివి అయితే రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయి అడబిడ్డలకు రూ.2,500 ఇవ్వు ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలి.' అని పేర్కొన్నారు. కొండగల్, గ్రేటర్ ఎన్నికల్లో పోటీ చేసి సవాల్ విసిరి పారిపోయాడని కేటీఆర్ గుర్తు చేశారు. తనది మేనేజ్మెంట్ కోటా అయితే రాహుల్, ప్రియంకాలది ఏం కోటా అని ప్రశ్నించారు. రేవంత్ ది పేమెంట్ కోటా అని ఎద్దేవా చేశారు. మాణిక్యం ఠాగూర్‌కు డబ్బులిచ్చి పదవులు తెచ్చుకున్న పేమెంట్ కోటా అన్నారు. పేమెంట్ కోటాలో సీటు తెచ్చుకున్నందుకే రేవంత్ ఢిల్లీకి పేమెంట్ చేయాలంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి కేటీఆర్ కు ఛాలెంజ్ చేశారు.

## మాకు ప్రత్యర్థి బీజేపీయే

లోక్ సభ పోటీలో తమకు ప్రత్యర్థి బీజేపీయేనని, బీఆర్ఎస్ కాదని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి అన్నారు. 'రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేయాలని ప్రతిపాదించాం. నల్గొండ, భువనగిరి నుంచి ఎక్కడైనా పోటీ చేయాలని కోరుతున్నాం. 4 లక్షలకు పైగా మెజార్టీ వచ్చే భాధ్యత మేం తీసుకుంటాం. అరవింద్ ను ప్రజలు మర్చిపోయారు. రూ.2 వేల కోట్లు నాకు ఉన్నాయని అంటే భయం వేసింది. రాజకీయాల వల్ల ఆస్తులు పోగుట్టుకున్నాం. నాతో పాటు ఉత్తమ్ కుమార్ ఆస్తులు కూడా తగ్గాయి. నా పేరు మీద ఎక్కడైనా ఆస్తులు ఉంటే అరవింద్ కు ఇస్తాను. బీఆర్ఎస్ ఎలాగూ లేదు బీజేపీకి రెండు, మూడు వస్తాయేమో మాకైతే తెలీదు.' అంటూ పేర్కొన్నారు.

# తెలంగాణలో అమల్లోకి గృహలక్ష్మి పథకం

తిరిగి జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాల్లో, మండల కార్యాలయాల్లో, ప్రజావాణి పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలని డిస్కంలు సూచించాయి. కాగా, ప్రతి నెల 20వ తేదీ లోపు డిస్కంలకు గృహజ్యోతి రాయితీలను ప్రభుత్వం చెల్లించనుంది. కాంగ్రెస్ ప్రజాపాలనలో ఉచిత విద్యుత్ కోసం మొత్తంగా 81.54 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గృహజ్యోతి పథకానికి రూ.2418 కోట్లు కేటాయిస్తూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ప్రభుత్వం అందజేయనున్నట్లు ప్రకటించింది. గృహజ్యోతి పథకానికి కేటాయించిన నిధులను అమలు చేసేందుకు సత్వర చర్యలు చేపడుతున్నామని భట్టి విక్రమార్క గతంలో తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 27న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గృహజ్యోతి పథకానికి శ్రీకారం చుట్టారు. మార్చి 1వ తేదీనుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే వినియోగదారులకు ఇవాళ జీరో బిల్లులను అందజేశారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్కార్ సూచించింది. అలాగే, పట్టణాలు, నగరాల్లో ఇళ్లు అద్దెకు ఇచ్చిన యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. యజమానుల పేరున ఉన్న ఇంటి కనెక్షన్, అద్దెకు ఉండే వారి పేరు మీద మార్పు చెందదని, అద్దెకున్న వారిని అప్లికేషన్ చేసుకోవద్దని ఒత్తిడి చెయ్యాల్సిన అవసరం లేదని అన్నారు. వారికి రేషన్ కార్డు ఉండి, సగటుగా 200 యూనిట్ల వరకూ విద్యుత్ వినియోగిస్తే దరఖాస్తు చేసుకోనివ్వాలని సూచించారు.

# ప్రజా గళం పేరుతో ప్రజల్లోకి

నియోజకవర్గాల పరిధిలో రా కదలిరా పేరుతో సభలు నిర్వహిస్తున్న చంద్రబాబు ఈనెల ఆరో తేదీ నుంచి మరో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ప్రజాగలం పేరుతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన సిద్ధపడుతున్నారు. మార్చి ఆరో తేదీన ప్రారంభం కానున్న ఈ సభలు వరుసగా ఐదు రోజులుపాటు ఐదు ప్రాంతాల్లో భారీ ఎత్తున నిర్వహించేందుకు పార్టీ ఏర్పాటు చేస్తోంది. ప్రజాగలం పేరుతో చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న ఈ సభల్లో ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటడంతోపాటు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. అందులో భాగంగానే ఐదు రోజులపాటు భారీ ఎత్తున ప్రజాగలం కార్యక్రమాన్ని అనేక ప్రాంతాల్లో నిర్వహించనున్నారు.

## వైసీపీ బలమైన స్థానాలపై గురి

ప్రజాగలం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వైసిపి బలంగా ఉన్న స్థానాల్లో ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. వైసీపీకి బలమైన స్థానాలను లక్ష్యంగా చేసుకొని ఈ సభలను ఏర్పాటు చేయడం ద్వారా అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ కేడర్ ను ఉత్తేజితం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సభ విజయవంతమైందని ఇరు పార్టీలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు మరో వినూత్న కార్యక్రమం చేపట్టి ప్రజల్లోకి వెళ్లడం ద్వారా కూటమికి వస్తున్న ప్రజాధరనను కొనసాగించే ఉద్దేశంలో ఆయన ఉన్నట్లు చెబుతున్నారు. ఈ సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాలుపంచుకునేలా చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. బిజెపి కూడా కూటమిలో చేరితే ప్రజాగళం సభల్లో బీజేపీ నాయకులు కూడా పాల్గొననున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న రా కదలిరా సభలు ఈ నెల నాలుగో తేదీతో రాప్తాడులో ముగియనున్నాయి. ఒక్కరోజు విరామం తీసుకుని ఆరో తేదీ నుంచి ప్రజాగళం కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఐదు రోజులపాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి.

## నంద్యాలలో తొలి కార్యక్రమం

ప్రజాగళం పేరుతో చంద్రబాబు నిర్వహిస్తున్న కార్యక్రమం కర్నూలు జిల్లా నంద్యాలలో తొలిరోజు ఏర్పాటు చేయబోతున్నారు. ఉదయం కర్నూలులో పూర్తయిన వెంటనే మధ్యాహ్నం మైదుకూరులో మరో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు భారీ ఎత్తున ప్రజలు వచ్చేలా తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా పార్టీ కేడర్ కు ముఖ్య నాయకుల నుంచి సమాచారాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే 25 పార్లమెంటు స్థానాల పరిధిలో నిర్వహించిన రా కదలిరా సభలు విజయవంతం కావడంతో ప్రజా గళం కార్యక్రమాన్ని కూడా అంతే స్థాయిలో విజయవంతం చేయడంపై పార్టీ నాయకులు దృష్టి సారించారు. ఇప్పటికే పలు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో ఆయా అభ్యర్థులు భారీ ఎత్తున జనాలను సమీకరించేలా పార్టీ అధినాయకత్వం వారికి ఆదేశాలను జారీ చేసింది. ప్రజాగళం సభల తరువాత ఆయా ప్రాంతాల్లో పార్టీ మైలేజీ ఒక్కసారి పెరిగేలా వ్యూహరచన చేస్తున్నారు. ప్రతి సభల్లోను అక్కడ నెలకొన్న సమస్యలను ఎలుగెత్తి చాటడంతోపాటు తాము అధికారంలోకి వస్తే వాటిని ఎలా పరిష్కరిస్తామన్న విషయాలను కూడా చంద్రబాబు వివరించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రభుత్వ పదవుల్లోకి ప్రైవేటు వ్యక్తులు

భాగస్వాములు కానున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. లేటరల్ ఎంట్రీ ద్వారా ఈ 25 మంది ప్రైవేటు రంగ నిపుణులను ప్రభుత్వంలోకి తీసుకోనున్నట్లు పేర్కొన్నాయి. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల రూపకల్పనలో ఈ అధికారులు కీలక పాత్ర పోషించనున్నారని వెల్లడించాయి. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ముగ్గురు జాయింట్ సెక్రటరీలు, 22 మంది డైరెక్టర్లు లేదా డిప్యూటీ సెక్రటరీల నియామకానికి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. సాధారణంగా జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రటరీ వంటి పదవులను ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులతో భర్తీ చేస్తున్నారు. అంటే ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఓఎస్ అధికారులతోపాటు గ్రూప్ ఏ ఉద్యోగులు ఈ పదవుల్లో ఉండేవారు. తాజాగా వారి స్థానాలను ప్రైవేటు రంగ నిపుణులు భర్తీ చేయనున్నారు.ప్రభుత్వంలో కొత్తవారి ప్రతిభను వినియోగించుకోవడం పాలనలో సౌలభ్యాన్ని పెంచుకునేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అధికారులు వెల్లడించారు. 2018లో ప్రారంభమైన ఈ లేటరల్ ఎంట్రీ పథకం కింద.. జాయింట్ సెక్రెటరీ, డైరెక్టర్, డిప్యూటీ సెక్రటరీ స్థాయిలో రిక్రూట్‌మెంట్లు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా వచ్చే అధికారులు ప్రభుత్వ వ్యవస్థలో భాగం అయిపోయి విధాన పరమైన నిర్ణయాల్లో వీరు కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. 2018 జూన్‌లో తొలిసారిగా 10 జాయింట్ సెక్రటరీ ర్యాంక్ పోస్టులకు లేటరల్ ఎంట్రీ విధానంలో ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది.

# మాపై కోపాన్ని.. రైతులపై చూపొద్దు

ద్వారా రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఛలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డను సందర్శించారు. అనంతరం మేడిగడ్డ నుంచి అన్నారం బ్యారేజీకి చేరుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తమపై ఏదైనా కోపం, రాజకీయం వైరం ఉంటే తీర్చుకోండి కానీ మేడిగడ్డకు మరమ్మత్తులు చేయండి అని సూచించారు. మేడిగడ్డకు మరమ్మత్తులు చేయవచ్చని నిపుణులు చెప్పారని, అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు.

## ప్రజలకు వివరించేందుకే ఛలో మేడిగడ్డ

కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలకు వివరించేందుకే ఛలో మేడిగడ్డ కార్యక్రమాన్ని చేపట్టామని, నల్లగొండ సభలో కేసీఆర్ చెప్పినట్టుగానే ఈ రోజు వచ్చి ప్రజలకు కాంగ్రెస్ అసత్య ప్రచారాలను వివరిస్తున్నామని కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ఆవిష్కరించి, అసలు నిజాలను ప్రజలకు చెప్పే క్రమంలో ఈరోజు పర్యటన మొదటి అడుగు మాత్రమేనన్నారు.

దీని తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న మిగిలిన అన్ని ప్రాజెక్టులను, రిజర్వాయర్లను, కెనాల్స్, టన్నెళ్లు, కాలువలను ప్రజలకు వివరించేందుకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తామని వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంలోని ఒక్క మేడిగడ్డలో మూడు పిల్లర్లలో వచ్చిన సమస్యను పట్టుకొని లక్ష కోట్లు వృథా అన్న తీరుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక దుర్మార్గమైన ప్రచారం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు.

## పంటలు ఎండవద్దు అంటే కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లే దిక్కు

'ఈ దుర్మార్గమైన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రచారాన్ని తిప్పి కొడతాం. రాబోయే రోజుల్లో రైతన్నల పంటలు ఎండవద్దు అంటే కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్ళే దిక్కు. మాతోపాటు వచ్చిన ఇంజనీరింగ్ నిపుణులు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించారు. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.

వరదలు వచ్చేలోగా మేడిగడ్డను సురక్షితమైన స్థితికి తీసుకురావాలి. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌లో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నా. 1.6 కిలోమీటర్ల బ్యారేజీలో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉంది.

ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడటం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గూండ్లవాడు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకులు వచ్చాయి. వాటిని మేం రాజకీయం చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్దరించాలని కోరుతున్నా' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అటు నీటి పారుదల నిపుణుడు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డలో వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. బ్యారేజ్ ఉపయోగపడాలంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని, మరమ్మతులు చేపట్టకుంటే వదిలేస్తే మరింత దెబ్బతినే ప్రమాదముందని హెచ్చరించారు. లీకేజీలను అలాగా వదిలేస్తే బ్యారేజీకి ముప్పు వాటిల్లుతుందని అన్నారు. మరమ్మతులు నిర్వహించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

# కలియుగం పట్టణంలో... కొత్త తరం మూవీ




నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా 'కలియుగం పట్టణంలో' అనే ఓ డిఫరెంట్ మూవీ రాబోతోంది. కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి చూసుకుంటున్నారు. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. మార్చి 22న రాబోతోన్న ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. ఇక ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఆ నలుగురు సినిమాలో అప్పడాలు అమ్మి పెట్టడంలో నా గురువుగా ఆరేళ్ల వయసులోనే విశ్వ కార్తికేయ నాతో పాటు నటించాడని.. ఇప్పుడు హీరోగా నటించాడన్నారు. కొత్త పాయింట్‌తో ఈ చిత్రం రాబోతోందని అర్థం అవుతోందని.. కలియుగం పట్టణంలో అనే టైటిలే చాలా వినూత్నంగా ఉందన్నారు. మార్చి 22న ఈ చిత్రం రాబోతోందని.. ఈ సినిమాను పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.డైరెక్టర్ త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ.. 'కలియుగం పట్టణంలో టీజర్ నాకు చూపించారు. నాకు చాలా నచ్చింది. ఏదో చిన్న సినిమాలా అనుకున్నా.. కానీ హై స్టాండర్డ్‌లా అనిపించింది.విశ్వ కార్తికేయ, ఆయుషి జంట చక్కగా ఉంది. ఈ చిత్రం పెద్ద హిట్ ఇవ్వాలి. దర్శక నిర్మాతలకు మంచి పేరు రావాలి.' అని అన్నారు. డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మా కలియుగం పట్టణంలో సినిమాను ఆశీర్వదించడానికి వచ్చిన మీడియాకు థాంక్స్. నా సినిమా టీంకు థాంక్స్. మిగతా విషయాలన్నీ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడతాను' అని అన్నారు.

# టోక్యోలో రష్మికకు అపూర్వ స్వాగతం



కంచీరోల్ అనిమీ అవార్డ్స్'లో భారత్ తరపున పాల్గొనేందుకు స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా జపాన్ రాజధాని టోక్యోకి వెళ్లింది . శనివారం టోక్యోలో ఈ అవార్డ్స్ వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డ్స్ కార్యక్రమంలో భారతదేశం తరపున రష్మిక రిప్రెజెంట్ చేస్తోంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటిగా రష్మికా మందన్నా రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే టోక్యో ఎయిర్ పోర్ట్‌లో ఆమెకు జపాన్ ఫ్యాన్స్ సర్‌ప్రైజింగ్ వెల్కమ్ చెప్పారు. రష్మిక ఫొటోస్‌తో డిజైన్ చేసిన ప్లకార్డులు చూపిస్తూ ఆమెను ఆహ్వానించారు. ఎయిర్ పోర్ట్‌లో అభిమానులు ఇచ్చిన వెల్కమ్‌తో రష్మిక ఆశ్చర్యపోయింది. సర్‌ప్రైజ్ అవుతూ వారికి హాయ్ చెప్పింది. 'పుష్ప, డియర్ కామ్రేడ్' వంటి సినిమాలతో నేషనల్ క్రష్‌గా మాత్రమే కాదు.. గ్లోబల్‌గా రష్మిక అభిమానులను సంపాదించుకుంది. జపాన్‌లోనూ ఆమెకు ఫ్యాన్స్ ఉన్నారు. వారు తనపై చూపిస్తున్న ప్రేమకు పొంగిపోతూ.. రష్మిక తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం రష్మిక మందన్నా 'పుష్ప 2', 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాలతో పాటు ఓ హిందీ ప్రాజెక్ట్‌లోనూ నటిస్తోంది.

## ఓటిటిలోకి వస్తోన్న మనుమాన్

టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ హనుమాన్ మహా శివరాత్రి కానుకగా మార్చి 08 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ ఎక్స్‌లో ప్రకటించింది.. తేజ సజ్జా కథా నాయకుడిగా నటించిన ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్ళను రాబట్టింది. ఇదిలావుంటే ఈ మూవీ ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే వారికి గుడ్ న్యూస్ చెప్పారు మేకర్స్. హనుమాన్ మూవీ తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 వేదికగా ఈ చిత్రం ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అది అంజనాద్రి అనే ఊహ ప్రాంతం. ఆ వూర్లో హనుమంతు (తేజాసజ్జా) ఒక మామూలు కుర్రాడు. చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ సరదాగా కాలం గడిపేస్తుంటాడు. అనుకోని సంఘటనతో హనుమంతుకి కొన్ని అతీత శక్తులు వస్తాయి. ఆ శక్తుల గురించి తెలుసుకున్న మైఖెల్ (వినయ్‌రాయ్) అంజనాద్రి వస్తాడు

హనుమంతు వద్ద శక్తులని తన వశం చేసుకొని ప్రపంచంలోనే అత్యంత శక్తివంతుడు కావాలనుకుంటాడు. మరా ఆ శక్తిని వశం చేసుకోవడానికి మైఖెల్ ఏం చేశాడు? మైఖేల్ వలన అంజనాద్రికి ఎలాంటి ముప్పు వాటిల్లింది ? హనుమంతు మైఖేల్ ని ఎలా అడ్డురుకున్నాడు ? అనేది తెరపై చూడాలి.మరోవైపు ఈ సినిమాకు సీక్వెల్‌గా 'జై హనుమాన్' రానున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. 'హనుమాన్'కు సీక్వెల్‌గా వస్తున్న 'జై హనుమాన్ కు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధమయిపోయిందని ప్రశాంత్ వర్మ వెల్లడించాడు.

# వైమానిక దళ ఆపరేషన్ ఆధారంగా ఆపరేషన్ వాలెంటైన్

తెలుగులో ఎయిర్ ఫోర్స్ యుద్ధం నేపథ్యంలో సినిమాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు వరుణ్ తేజ్ ఈ యుద్ధ నేపథ్యంలో 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చాడు. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాతో వరుణ్ తేజ్ హిందీలో అరంగేట్రం చేస్తున్నాడు. మానుషి చిల్లర్ ఇందులో కథానాయక. ఈ సినిమాలో హిందీ తెలుగు నటులు మిశ్రమంగా కనిపిస్తారు. అర్జున్ రుద్ర దేవ్ అలియాస్ రుద్ర భారత వైమానిక దళంలో స్క్వాడ్రన్ లీడర్, యుద్ధ పైలట్ కూడా. ధైర్య సాహసాలకు పెట్టింది పేరు, దానివలన అప్పుడప్పుడు పై అధికారులతో చివాట్లు కూడా తింటూ ఉంటాడు. అతని ప్రియురాలు అహన (మానుషి చిల్లర్) రాడార్ ఆపరేటర్ గా వైమానిక దళంలోనే పనిచేస్తూ ఉంటుంది. అర్జున్ ప్రాజెక్ట్ వజ్ర సరిగా పని చేస్తోందో లేదో అని టెస్ట్ చేసే సమయంలో అతని మిత్రుడు (నవదీప్) ని కోల్పోతాడు. ఆ తరువాత పాకిస్తాన్ కి చెందిన టెర్రరిస్టులు భారత సైనికులను తీసుకు వెళుతున్న ట్రక్కులపై దాడి చేస్తారు, ఇందులో 40 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోతారు. దీనికి ప్రతిగా భారత వైమానిక దళం ఒక ఆపరేషన్ ప్లాన్ చేస్తుంది. ఏంటి ఆ ఆపరేషన్, అది ఎలా అమలు చేస్తారు, వజ్ర ప్రాజెక్ట్ నేపథ్యం ఏంటివన్నీ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాగా మలిచారు. ఈ కథ నిజ సంఘటనల ఆధారంగా తీసిన కథ. పాకిస్తాన్ టెర్రరిస్టులు జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా దాడిలో 40 మంది భారత సైనికులను పొట్టను పెట్టుకున్న ఉదంతం అందరికీ తెలిసినదే. దానికి ప్రతిగా భారత వైమానిక దళం పాకిస్థాన్లోని టెర్రరిస్ట్ క్యాంపులను విచ్ఛిన్నం చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమా ఈ కథ ఆ సంఘటన ఆధారంగా తీసుకున్నదే. అయితే తెలుగులో ఇలాంటి యుద్ధ నేపథ్యం ఉన్న సినిమా రావటం ఇదే మొదటిసారి. ఇలాంటి సినిమాలు చేయాలంటే చాలా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవసరం, ప్రేక్షకులకి నమ్మించే విధంగా కూడా ఉండాలి, అలాంటి సన్నివేశాలు కూడా చూపించగలగాలి. ఇవన్నీ కాకుండా దేశభక్తి అనే భావోద్వేగంతో పాటు మనుషుల మధ్య కూడా ఆ భావోద్వేగాలు కనిపించాలి. అప్పుడే ఈ తరహా సినిమాలు విజయం సాధిస్తాయి. ఇక ఈ ఆపరేషన్ వాలెంటైన్ సినిమాకు వస్తే దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ తన పరిధి మేరకు చేసాడు అని చెప్పొచ్చు, అక్కడక్కడ చిన్న చిన్న లోటుపాట్లు వున్నా తెలుగు సినిమాలో ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా తీయడం హర్షించదగ్గ విషయమే. ఇంతకుముందు హృతిక్ రోషన్, దీపికా పదుకొనే జంటగా నటించిన 'ఫైటర్' సినిమా కూడా ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా అవడం ఆసక్తికరం. ఇప్పుడు ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమా కూడా అదే నేపధ్యంలో వచ్చింది. ఇందులో దేశభక్తి కనిపిస్తుంది కానీ సినిమాలో భావోద్వేగాలు అంతగా కనిపించవు, కొన్ని దగ్గర్ల మరీ గ్రాఫిక్స్ అని అర్థం అయిపోతుంది. ఇది వ్యాపారాత్మకంగా నడుస్తుందా నడవదా అన్న విషయాన్ని పక్కన పెడితే వరుణ్ తేజ్ లాంటి నటుడు ఇలాంటి సినిమాతో ముందుకు రావడం హర్షణీయం.






# పుష్ప-2 గురించి రోజుకో సంచలన వార్త

## - సమంత తరహాలో జాన్వీ ఎంట్రీ సాంగ్



పుష్ప-2 గురించి రోజుకోవార్త సంచలనం కలిగిస్తోంది. ఇప్పుడీ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మరోవార్త సంచలనంగా మారింది. అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్ 'పుష్ప-2'లో మెరవనుందని అంటున్నారు. బన్నీతో ఆడిపాడి అలరించనుందా అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అధికారిక ప్రకటన రాలేదు కానీ ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావా...' అంటూ పాట ఎంత ఊపు ఊపిందో తెలిసిందే. అందులో సమంత చేసిన అందాల సందడి అంతా ఇంతా కాదు. 'పుష్ప 2'లో కూడా ఆ తరహాలోనే ఓ ప్రత్యేక గీతం ఉంటుందని మొదటి నుంచి టాక్ నడుస్తోంది. ఇప్పటిదాకా పలువురి బాలీవుడ్ తారల పేర్లు వినిపించాయి. తాజాగా జాన్వీ కపూర్ పేరు బలంగా వినిపిస్తోంది. పుష్పరాజ్ పక్కన జాన్వీ కాలు కదపడానికి రెడీ అవుతోందని తెలుస్తోంది. మరి ఈ ప్రత్యేక గీతంలో ఆడి పాడడానికి సై అన్నారా? లేదా అన్న విషయంపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పటికే జాన్వీ తెలుగులో రెండు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంతోపాటు రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో కూడా జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న సంగతి తెలిసిందే! చరణ్ సినిమా వేసవిలో ప్రారంభం కానుంది. 'పుష్ప 2'లో ప్రత్యేక గీతానికి జాన్వీ 'ఊ' అంటే టాలీవుడ్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్‌లతో కలిసి నటించిన కథానాయిక అవుతుంది జాన్వీ.

## విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది.

ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ అప్‌డేట్ ఇచ్చాడు విజయ్ దేవరకొండ. త్వరలోనే టీజర్ రానుంది అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, సంగీతం: గోపీ సుందర్. విజయ్ దేవరకొండ మరోవైపు జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో కూడా నటించనున్నాడు పోలీస్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.




# నిమిషం నిబంధన సడలింపు

## - 5 నిమిషాలు గ్రేస్ పిరియడ్

- ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం
- ప్రజాప్రశ్న కథనానికి స్పందించిన రేవంత్ సర్కార్
- కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
01 Mar 2024 - Page 8
https://epaper.prajaprashna.com/clip/34184

ఒక్క నిమిషం ఆలస్యం
నిబంధన మూర్ఖం
పూనెం ప్రదీప్ కుమార్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఒక్క నిమిషం ఆలస్యమైన విద్యార్థులను పరీక్షలకు అనుమతించని ఇంటర్ బోర్డు వ్యవహార శైలిపై "ప్రజాప్రశ్న" దినపత్రిక అందించిన ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన మూర?ం అనే కథనానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించింది దానితో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. బోర్డ్ పరీక్షలకు హాజరవుతున్న ఇంటర్ విద్యార్థులకు కొంచెం రిలీఫ్ ఇచ్చింది. ఎగ్జామ్ సెంటర్ కు చేరుకోవడానికి ప్రస్తుతం అమలు చేస్తున్న నిమిషం నిబంధనను కాస్త సడలించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 5 నిమిషాలు ఆలస్యమైనా ఎగ్జామ్ సెంటర్‌లో అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆత్మహత్యలతో స్పందించిన ఇంటర్ బోర్డు నిమిషం నిబంధనను సడలిస్తూ 5 నిమిషాల వరకు ఊరట కలిగిస్తున్నట్లు వెల్లడించింది. సాధ్యమైనంత త్వరగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు ఇంటర్ బోర్డ్ సూచించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8:45 గంటలకు ఎగ్జామ్ సెంటర్ చేరుకునేలా ప్లాన్ చేసుకోవాలని చెప్పింది. ఇప్పటివరకూ ఉదయం 9 నిమిషాల తరువాత వచ్చిన వారిని పరీక్షా కేంద్రం లోనికి అనుమతించడం లేదు. అయితే విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వారికి 5 నిమిషాల వరకు అవకాశం కల్పించారు. సమయానికి చేరుకోలేని విద్యార్థులు ఈ 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ లోపు ఎగ్జామ్ సెంటర్లకు చేరుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు శుక్రవారం (మార్చి 1న) ఓ ప్రకటన విడుదల చేసింది. విద్యార్థులను 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ వరకు అనుమతించాలని ఆయా జిల్లాల అధికారులకు, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఇంటర్ విద్యా మండలి అధికారులు, ఇంటర్ బోర్డ్ అధికారులు సూచించారు. కానీ ట్రాఫిక్ సమస్యలను, ఇతర రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని కనీసం 15 నిమిషాల వరకు విద్యార్థులకు గ్రేస్ పిరియడ్ ఇవ్వాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలిపారు.

దీనిపై వెంటనే రేవంత్ సర్కార్ స్పందించి విద్యార్థులకు 15 నిమిషాల గ్రేస్ సమయం కేటాయిస్తే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని కోరుతున్నారు.

# మేడిగడ్డపై ఇంతకాలం నిజాలు దాచారు

## - మంత్రి ఉత్తమ్ కుమార్ ఆగ్రహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** మేడిగడ్డ విషయంలో భారాస తీరు హాస్యాస్పదమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై సత్వర విచారణ జరగాలి. ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వం భారీ తప్పులు చేసింది. కమీషన్ల కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టింది. కొన్ని రిపోర్టులను ప్రభుత్వం ఇవ్వలేదని ఎన్డీఎస్ఏ పేర్కొంది. విజిలెన్స్ నివేదికపై న్యాయసలహా తీసుకుని కేసులు నమోదు చేస్తాం' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. చలో మేడిగడ్డ బయలుదేరిన బీఆర్ఎస్ కాన్వాయ్‌లోని ఓ బస్సు టైర్ పగడంతో చిన్న అపశృతి చోటు చేసుకుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్తున్న బస్సు టైర్ పగిలింది అని చూశా. కారు టైర్లు అన్నీ మిగిలిపోయాయి. ఇక షెడ్డుకు పోవాల్సిందే' అంటూ మంత్రి సెటైరికల్ కామెంట్స్ చేశారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోయిందని.. తాము అధికారంలోకి వచ్చేవరకు కేసీఆర్ నోరు మెదపలేదన్నారు. నల్లగొండ సభలో ఏం మాట్లాడలని కేసీఆర్ వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణని నాశనం చేసి మళ్ళీ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు. మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. మేడిగడ్డ దగ్గరకి బ్యారేజీ తరలించేందుకే తుమ్మిడిహెట్టి దగ్గర నీటి లభ్యత తక్కువ అని కేసీఆర్ చెప్పారని.. సీడబ్ల్యూసీ చెప్పిందని కేసీఆర్ అబద్ధం చెప్పారని కేంద్రం చెప్తోందని అన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక త్వరలో వస్తుందని.. బాధ్యుల పేర్లతో సహా నివేదిక వస్తుందని తెలిపారు. నివేదికఅనుగుణంగా బాధ్యులపై చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

# దొంగే..దొంగా అన్నట్లుగా ఉంది

- కాళేశ్వరంపై బిఆర్ఎస్ వాదనలు తప్పు
- పిల్లర్లు కుంగితే ఏమీ జరగలేదని అంటారా
- మండిపడ్డ టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్



**హైదరాబాద్,(ప్రశ్న న్యూస్):** దొంగే దొంగ అన్నట్లు బీఆర్ఎస్ వైఖరి ఉందని టీజేఎస్ చీఫ్ కోదండరాం వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.... మూడు పిల్లర్లు కుంగిపోనా...న మేడిగడ్డ పటిష్టంగా ఉందని చెప్పడం శుద్ధ తప్పన్నారు. ప్రణాళిక, నాణ్యత, నిర్వహణ, డిజైన్ లోపం వల్లే పిల్లర్లు కుంగిపోయాయన్నారు. మూడు పిల్లర్లే కదా కుంగిపోయిందని బీఆర్ఎస్ వితండవాదం చేస్తోందన్నారు. సాగు నీరు, ఇంజనీరు వ్యవస్థ సంక్షోభానికి గురైందన్నారు. ఫామ్ హౌస్ ప్రయోజనాల కోసం కేసీఆర్ ఇలాంటి పనులు చేశారని మండిపడ్డారు. మార్చిన డిజైన్‌లకు సీడబ్ల్యూసీ అనుమతి తీసుకోలేదన్నారు. పంప్ హౌస్‌ల లోకేషన్ మార్చండి లేకపోతే మునిగిపోతాయని సీడబ్ల్యూసీ హెచ్చరించినా పట్టించుకోలేదన్నారు. కేసీఆర్ దుర్మార్గమైన పాలన ఎప్పుడూ చూడలేదని... భవిష్యత్తులో కూడా చూడలేమన్నారు. రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డ సందర్శనకు వెళ్ళడం అంటే తమ తప్పులను తామే అద్దంలో చూసుకోవడమే అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం (ఐజ్గీ÷బరలిజీసజీప ఖసనీతీ।ఇ-బి) తప్పిదాలపై బీఆర్ఎస్ బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో మార్చి 10న చర్చకు రావాలన్నారు. బీఆర్ఎస్ చర్చకు తెర లేపిందని... చర్చకు టీజేఎస్ ముగింపు ఇస్తుందన్నారు. ఊరు ఊరు తిరిగి బీఆర్ఎస్ బండారం బట్టబయలు చేస్తామన్నారు. కాళేశ్వరం కామధేను ఎట్లా అయితుందో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కామధేను కాదు తెలంగాణ పాలిట గుదిబండ అంటూ కోదండరాం విరుచుకుపడ్డారు.

# పరకాలలో పోలీసులు వేధించారు

## - జిల్లా ఎస్పీతో మాట్లాడిన కెటిఆర్

**వరంగల్ :** పరకాలలో జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపిస్తూ.. పోలీసుల తీరుపైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పరకాల ఘటనలో గాయపడిన పార్టీ కార్యకర్తలను చలో మేడిగడ్డకు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో కలిసి పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు ఇంత దారుణంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. వెంటనే జిల్లా ఎస్పీ అంబర్షాతో ఫోన్‌లో మాట్లాడారు. కొంతమంది స్థానిక పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని తప్పుబట్టారు. కార్యకర్తలను పోలీసు స్టేషన్లకు పిలిపించి వేధిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోమని స్పష్టంచేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఉద్యమంలో ఇలాంటి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ మనదని గుర్తుచేశారు. స్థానిక పోలీస్ అధికారిని సస్పెండ్ చేసినా, పార్టీ కార్యకర్తలపైన పోలీసుల దమనకాండ ఆగడం లేదని ఈ సందర్భంగా పరకాల నేతలు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. పరకాలలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షగట్టిన పోలీసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఢిల్లీ వరకు వెళతామని, న్యాయస్థానాలతోపాటు మానవహక్కుల సంఘాలను ఆశ్రయించి వారిపై చర్యలు తీసుకునే వరకూ పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టంచేశారు. పరకాల వంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడ పునరావృతమైనా పార్టీ యంత్రాంగం చూస్తూ ఊరుకోబోదమని కేటీఆర్ స్పష్టంచేశారు.

# జీహెచ్ఎంసీలో కేటుగాళ్లు

## పారిశుద్ధ్య కార్మికుల సొమ్ము స్వాహా

- రూ.86లక్షలు కాజేసిన జీహెచ్ఎంసీ సిబ్బంది
- టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగంలో ఎంతో అవినీతి
- సిబ్బంది అవినీతిపై నిద్రావస్థలో ఉన్నతాధికారులు
- అవినీతి అక్రమాలపై స్పందించడంలో కమిషనర్ పూర్తిగా విఫలం
- విధి నిర్వహణలో పూర్తిగా విఫలమైన జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నకిలీ వేలిముద్రలతో పారిశుద్ధ్య కార్మికుల వేతనం అపహరిస్తున్న ఇద్దరు జీహెచ్ఎంసీ పొరుగు సేవల ఫీల్డ్ అసిస్టెంట్లను హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి క్లోనింగ్ యంత్రాలు, నకిలీ వేలిముద్రలు స్వాధీనం చేసుకున్నారు. ఏడాదికి రూ.43 లక్షలు చొప్పున రెండేళ్లుగా రూ.86 లక్షలు వేతనాల సొమ్ము వీరిరువురూ కాజేసినట్లు విచారణలో తేలింది. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలలో అధికారులు సిబ్బంది కోట్ల అక్రమ సంపాదనను గడిస్తున్నారు.



### పారిశుద్ధ్య కార్మికుల సొమ్ము పక్కదారి

రోడ్లు ఊడ్చి, చెత్తా చెదారం ఏరివేసే పారిశుద్ధ్య కార్మికుల కూలి డబ్బులను కూడా కొందరు కేటుగాళ్లు కాజేస్తున్నారు. విధులకు హాజరుకాని కార్మికులు వచ్చినట్లు చూపి వారి వేతనాన్ని అప్పనంగా జేబులో వేసుకుంటున్న జీహెచ్ఎంసీ ఔట్సోర్సింగ్ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆటను హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు కట్టించారు. వీరి నుంచి నకిలీ వేలిముద్రల క్లోనింగ్ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. హాలీవుడు సినిమాస్థాయిలోని వీరి పనితనం చూసి పోలీసులే ఆశ్చర్యపోయారు. పారిశుద్ధ్య కార్మికుల వేలిముద్రల క్లోనింగ్ కోసం వీరు పెద్ద కసరత్తే చేశారు. శివయ్య ఉమేశ్, శివారం అనే అవుట్ సో ర్సింగ్ ఉద్యోగులు పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదు తీసుకుంటారు. తెల్లవారుజామునే రోడ్లపైకి వచ్చిన పారిశుద్ధ్య కార్మికుల నుంచి వేలిముద్రల ద్వారా హాజరు తీసుకోవడం వీరి పని. అయితే ఎవరైనా కార్మికులు ఆరోజు పనికి రాకుంటే లెక్కప్రకారం ఆప్సెంట్ వేయాలి. కానీ వీరి వద్ద పనిచేసే కార్మికుల వేలిముద్రలన్నీ ముందుగానే క్లోనింగ్ చేసుకున్న వీరు వాటి సాయంతో వారు ఆరోజు పనిలోకి వచ్చినట్లు హాజరు వేస్తున్నారు. దీని ప్రకారం జీహెచ్ఎంసీ లెక్కల్లో వారు ఆరోజు విధులకు హాజరైనట్లే లెక్క. ఈ విధంగా ఆరోజు వారికి వచ్చిన కూలి సొమ్మును వీరు కాజేస్తున్నారు. ఏడాదిగా సాగుతున్న ఈ తంతును పోలీసులు బట్ట బయలు చేశారు. ఏడాది కాలంగా సుమారు రూ.43 లక్షలు వీరు కాజేసినట్లు తేలింది.

### వేలిముద్రల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

పారిశుద్ధ్య కార్మికుల వేలిముద్రలన్నీ ముందుగా కొవ్వొత్తి మైనంపై తీసుకున్న వీరు ఆతర్వాత వాటిని ఫెవికాల్, వ్యాక్స్ వంటివాటి పైకి తీసుకుని వాటి ద్వారా హాజరువేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని వీరు యూట్యూబ్ లో చూసి తయారు చేసుకోవడం విశేషం. దాదాపు 35 మంది పారిశుద్ధ్య కార్మికుల నుంచి వీరు వేలిముద్రలు సేకరించడం విశేషం. వీరిలో శివయ్య ఉమేష్ వద్ద 21 మంది పనిచేస్తుండగా శివరాం వద్ద 14 మంది పనిచేస్తున్నారు. విధులకు రాని వారికి సైతం హాజరు వేసి ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న వీరిరువురూ వచ్చిన దాన్ని చెరిసగం పంచుకుంటున్నారు. కొందరు పనికిరాకున్నా వారి హాజరుపడటంతో అనుమానం వచ్చిన అధికారులు వీరిపై నిఘా ఉంచారు. రెండేళ్లుగా ప్రతిరోజూ 20 మందికి పైగా నకిలీ హాజరు వేస్తున్నారు. దీనివల్ల జీహెచ్ఎంసీపై నెలకు రూ.3.60 లక్షలు నష్టం వాటిల్లుతోంది. ఈ చొప్పు ఏడాదికి 43.20లక్షలు కాజేశారు. రెండేళ్లుగా ఈ తంతు నడిపిస్తుండగా మొత్తం రూ.86.40 లక్షలు పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పేరిట దోచుకున్నట్లు హైదరాబాద్ టాస్క్ పోర్సు పోలీసుల విచారణలో తేలింది. హైదారాబాద్ మొత్తంలో 24వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తుండగా వారి నుంచి 900 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు తీసుకుంటున్నారు. ఇక ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారు నగరంలో ఎంత మంది ఉన్నారో తెలియదు. నిందితుల నుంచి 35 సింథటిక్ వేలిముద్రలతోపాటు రెండు బయోమెట్రిక్ హాజరు యంత్రాలు స్వాధీనం చేసుకున్నారు. గతంలో సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో లాలాపేటలో కేవలం హాజరు తీసుకొని విధులు నిర్వహించకుండా కొంతమంది పారిశుద్ధ్య కార్మికులు జీతాలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు కూడా జిహెచ్ఎంసి పరిధిలో చాలామంది సిబ్బంది కేవలం హాజరు పట్టిక కే పరిమితమై పారిశుద్ధ్య పనులు చేయకుండా సూపర్వైజర్ల కనుసైగల్లో ఇలాంటి తతంగాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించడంలో పూర్తిగా విఫలం చెందారు. కేవలం పారిశుధ్య విభాగంలోనే ఇంత అవినీతి జరుగుతుందంటే టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ విభాగాలలో ఇంకా ఎన్ని కోట్ల అవినీతి జరుగుతుందో ఊహకు కూడా అందరి పరిస్థితి టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మెన్ లు అక్రమ సంపాదనలో కోట్లకు పడగేదెత్తారు అంటే అతిశయోక్తి కాదు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588